# ఈరోజు

సంపుటి 3 సంచిక 223 | హైదరాబాద్, సెప్టెంబరు 21 గురువారం 2023 | 4 పేజీలు | వెల : 2.00


## మోదీతో జయశంకర్ భేటీ



**ఢిల్లీ:** కెనడాతో ఉద్రిక్తతలు రాజుకున్న వేళ కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఇవాళ ఉదయం పార్లమెంట్ భవనంలో ప్రధానితో సమావేశమైన ఆయన కెనడా వివాదంపై చర్చించినట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు, కెనడాలో భారతీయల పరిస్థితిపై కూడా ఆయన మోదీకి నివేదించినట్లు సమాచారం.



# లోక్‌సభలో నారీ భేరి

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**454 మంది ఎంపీలు అనుకూలం**
**వ్యతిరేకంగా ఓటు వేసిన మజ్లిస్ ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, ఇంతియాజ్ జలీల్**
**8 గంటలపాటు 60 మంది ఎంపీల చర్చ**
**చర్చలో 27 మంది మహిళా ఎంపీలు**
**ఆకుపచ్చ, ఎరుపు స్లిప్పులతో ఓటింగ్**
**బిల్లుపై లోక్‌సభలో వాదోపవాదాలు**
**అధికార, విపక్ష సభ్యుల విమర్శలు**
**బీజేపీ నేతలు ఇంటికెళ్లి వంట చేసుకోమన్నారు: సుప్రియా సూలే**
**దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నం**
**విపక్షాలపై మండిపడ్డ కేంద్ర మంత్రి స్మృతి**
**మహిళా బిల్లును తిరస్కరిస్తున్నా**
**ఓబీసీ, ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వలేదు**
**మజ్లిస్ చీఫ్, హైదరాబాద్ ఎంపీ ఒవైసీ**

> "నారీ శక్తి వందన్ అధినియం.. మహిళా సాధికారతకు మరింత దోహదం చేసే ఒక చరిత్రాత్మక చట్టం. మన దేశ రాజకీయ ప్రక్రియలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు ఉపయోగపడుతుంది."
>
> – ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రూపొందించిన 128వ రాజ్యాంగ సవరణ బిల్లు దాదాపు ఏకగ్రీవంగా లోక్‌సభ ఆమోదం పొందింది. సభలో 454 మంది ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా.. ఇద్దరు (మజ్లిస్ ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, ఇంతియాజ్ జలీల్) సభ్యులు మాత్రమే వ్యతిరేకంగా ఓటు వేశారు. "నారీ శక్తి వందన్ అధినియమ్" పేరుతో మోదీ సర్కారు రూపొందించిన ఈ బిల్లు.. కొత్త పార్లమెంటు భవనంలో ప్రవేశపెట్టిన తొలి బిల్లు. బిల్లుపై తొలుత ఎనిమిది గంటలపాటు చర్చ జరిగింది. ఆ చర్చలో అధికార, విపక్షాలకు చెందిన 60 మంది ఎంపీలు పాల్గొని.. పరస్పర వాగ్బాణాలు సంధించుకున్నారు. లోక్‌సభలో 543 మంది ఎంపీలుండగా.. వారిలో 82 మంది మహిళలు. వారిలో.. సోనియాగాంధీ, స్మృతి ఇరానీ సహా 27 మంది మహిళా ఎంపీలు బుధవారంనాటి చర్చలో పాల్గొన్నారు. బిల్లుకు మద్దతిచ్చిన కాంగ్రెస్.. ఓబీసీలకు సబ్ కోటా కల్పించాలని, బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసింది. పలువురు ప్రతిపక్ష ఎంపీలు.. ఈ బిల్లు అమలుకు కుల గణన, డీలిమిటేషన్ అవసరం ఏముందని ప్రశ్నించారు.

**ఓటింగ్ ఇలా..**

రూల్ నంబర్ 367 ప్రకారం.. సభకు హాజరైన సభ్యులందరికీ ఆయెస్, నో అని రాసి ఉన్న కాగితం స్లిప్పులు పంచారు. ఆకుపచ్చ రంగు స్లిప్పులపై ఆయెస్ అని ముద్రించి ఉండగా.. ఎర్ర రంగు స్లిప్పులపై నో అని ముద్రించి ఉంది. బిల్లుకు అనుకూలంగా ఓటు వేసే ఎంపీలు ఆకుపచ్చరంగు స్లిప్పుపై తమ పేరు, ఐడెంటిటీ కార్డు నంబర్, తమ నియోజకవర్గం పేరు రాసి, సంతకం చేయాల్సి ఉంటుంది. అదే కోవలో.. వ్యతిరేకించేవారు 'నో' అని ముద్రించి ఉన్న ఎరుపు రంగు కాగితంపై ఆ వివరాలు రాయాల్సి ఉంటుంది. ఓటింగ్‌కు దూరంగా ఉండాలనుకునే సభ్యులు తమ వివరాలను పసుపు రంగు కాగితంపై రాయాల్సి ఉంటుంది. అలా రాసిన అనంతరం సభ్యులంతా ఆ స్లిప్పులను డివిజన్ అధికారులకు అందించారు. మొత్తం సభ్యులందరి ఓట్లూ సేకరించేవరకూ అంతా తమ తమ సీట్లలోనే కూర్చున్నారు. (మిగతా 2లో..)


# సీబీఎన్ ఈజ్ మై హీరో..

- జగన్ అనుకున్నదొక్కటి జరుగుతుంది మరొక్కటి
- ప్రపంచ వ్యాప్తంగా బాబు అరెస్టును ఖండిస్తున్నారు
- బాబుకు పెరుగుతున్న మద్దతును చూసి అధికారపార్టీలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది..
- కక్షసాధింపులో భాగంగా బాబుపై అక్రమ కేసులు పెట్టారు
- కడిగిన ముత్యంలా సీబీఎన్ బయటికి రావడం ఖాయం
- టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వెల్లడి



హైదరాబాద్ 19 సెప్టెంబర్ ఈరోజు ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును బేషరతుగా వెంటనే విడుదల చేయాలనీ ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు ఉద్యోగులు, టీడీపీ అభిమానులు స్వచ్ఛందంగా పగలు, రాత్రుళ్ళు అని తేడాలేకుండా రోడ్లపైకి వచ్చి తమ అభిమాన నేతకు సంఘీభావం తెలుపుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో మై హీరో సీబీఎన్ అనే హ్యాష్ ట్యాగ్ కూడా ట్రెండింగ్‌లోకి వచ్చింది. జగన్ 6లో..

# రైతులకు వెయ్యి కోట్లు..!



హైదరాబాద్ : తెలంగాణలో రైతుల పంట రుణాల మాఫీ ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నది. బ్యాంకుల నుంచి పలు సమస్యలు ఎదురవుతున్నప్పటికీ వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగానే బుధవారం వరకు 21.35 లక్షల మంది రైతుల రూ.11,812 కోట్ల రుణాలను మాఫీ చేసింది. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని ఆయా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. తద్వారా మెజార్టీ రైతులకు రుణమాఫీని పూర్తి చేసింది. తాజాగా ప్రభుత్వం బుధవారం రుణమాఫీ కోసం రూ.వెయ్యి కోట్లను విడుదల చేసింది. దీంతో రుణమాఫీ ప్రక్రియ మరింత వేగం కానుంది. రెండో విడత రుణమాఫీని ఆగస్టు 3వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. మొత్తం 29.61 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.19వేల కోట్ల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 15న ఒకే రోజు రూ.5809 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం 9 లక్షల మంది రైతులను రుణవిముక్తులను చేసింది. ఇప్పటి వరకు 1.20 లక్షల రుణాలు తీసుకున్న రైతులకు సంబంధించి రూ.99,999 రుణానిన్న మాఫీ చేయగా.. రాబోయే రోజుల్లో రూ.లక్ష రుణం తీసుకున్న రైతుల రుణం సైతం మాఫీ చేయనున్నది.



## నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

**అయిదుకి పెరిగిన మృతుల సంఖ్య**

నల్గొండ: జిల్లాలోని చింతపల్లి మండలం నర్సర్లపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొ ని కారు పల్టీ కొట్టింది. ప్రమా దంలో బైక్‌పై ఉ న్న ముగ్గురు మృతి చెందగా, కారులో ఉన్న ఇద్దరు మృతి చెందారు. హైదరాబాద్ నుంచి అక్కంపల్లి వస్తున్న బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఘటనా స్థలంలో మద్దిమడుగు ప్రసాద్(38), అవినాష్(12) మృతి చెందారు. బైక్‌పై ఉన్న మహిళ, కారులో ఉన్న నలుగురు గాయపడ్డారు.

# కృష్ణా ట్రిబ్యునల్‌లో ఏపి కి ఎదురుదెబ్బ

## హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ




హైదరాబాద్ : కృష్ణా ట్రిబ్యునల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై 2022 డిసెంబర్ 18న ఏపీ దాఖలు చేసిన ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌ను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. ఇంటర్‌లోక్యూటరీ అప్లికేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లేవనెత్తిన సమస్యలపై ఉత్తర్వులు జారీ చేసే అధికారం తమకు లేదని తెలిపింది. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై లెవనేత్తిన ఆందోళనలపై తగిన వేదికలను ఆశ్రయించాలని కూడా ఏపీ ప్రభుత్వానికి కృష్ణా ట్రిబ్యునల్ సలహా ఇచ్చింది.తెలంగాణ 90 టీఎంసీల నీరు వాడకుండా ఆపాలని ఏపీ ప్రభుత్వం ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసింది. 2022 ఆగస్టు 18 నాటి జీవో నెంబర్ 246 అమలులోకి రాకుండా తెలంగాణను నిరోధించాలని ఏపీ సర్కార్ కృష్ణా ట్రిబ్యునల్‌ను అభ్యర్థించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో కౌంటర్ దాఖలు చేసింది. కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్–2 ఛైర్మన్ జస్టిస్ బ్రిజేష్ కుమార్, సభ్యులు జస్టిస్ రామ్‌మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్ తలపాత్ర ఇరుపక్షాల దాఖలైన పత్రాలను పరిశీలించడంతో పాటు, వాదనలను విన్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌ను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది

## అన్నదమ్ముల్లా కలిసి ఉన్నాం.. చిచ్చుపెట్టేలా మాట్లాడొద్దు.. : రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి




ఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాలు ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉన్నామని, మా మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడొద్దని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర విభజనపై చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యసభలో చంద్రయాన్ –3 విజయంపై మాట్లాడిన సందర్భంగా బుధవారం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలామంది ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాన్ని తక్కువ చేసే విధంగా మాట్లాడటం సరికాదన్నారు.ఏపీ, తెలంగాణను సైంటిఫిక్‌గా విభజించలేదని పదేపదే మాట్లాడడం సరికాదన్నారు. సైంటిఫిక్‌గా విభజన జరగలేదంటున్న ప్రధానమంత్రి దాన్ని సరిచేయడానికి 9 సంవత్సరాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారో, ఎలాంటి సవరణలు తీసుకవచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదన్నారు. తొమ్మిదేళ్లలో ఏ సమస్య పరిష్కరించారో చెప్పాలన్నారు. (మిగతా 2లో..)

## ఆర్ధిక చేయూత అందించి అండగా నిలిచిన కుంచపు రాంబాబు



వైరా డివిజన్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: కొణిజర్ల మండలం తీగల బంజరు గ్రామం లో పలువురు కి జయవిలసిని డైరెక్టర్ కుంచపు రాంబాబు ఆర్ధిక చేయూత అందించి అండగా నిలిచారు.గ్రామంలో నూనవత్ మురళి అనారోగ్యం తో బాధపడుతున్నా విషయం తెలుసుకున్న కుంచపు రాంబాబు 20000 ఆర్ధిక చేయూత ఇచ్చారు.అదేవిధంగా అనారోగ్యం తో మరణించినా మధర్ బీ కుటుంబని కి 10000, నునవత్ జాంకీ కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు కుంచపు రాంబాబు అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ యస్కే అబ్దుల్ బి.దాదా సాహెబ్, షేక్ జానీ బాయ్ బానోత్ శ్రీను ఉప సర్పంచ్ పద్మ,బాణోత్ రాజేష్,గోపి,చంద్రు,ఖాదర్ బాబు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎన్ ఈజ్ మై హీరో..

(మొదటి పేజీ తరువాయి)

తన అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి.. ప్రజల్లో తనపై ఉన్న వ్యతిరేకతను పోగొట్టుకోవడానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడని టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆరోపించారు. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ పతనమయిపోతుందన్న భ్రమతో జగన్ కొత్తనాటకానికి తెర తీశారని పేర్కొన్నారు. కానీ తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాలలోని ప్రజలు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు ఉద్యోగులు కూడా నిరసనలు చేపడుతూ .. స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తమ అభిమాన నేతకు సంఘీభావం తెలుపుతుండటంతో తెలుగు రాష్ట్రాల్లోని అధికారపార్టీ పెద్దలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. జగన్ అనుకున్నదొక్కటని కాని జరిగింది.. జరుగుతుంది మరొక్కటి కావడంతో ఏంచేయాలో జగన్ తేల్చుకోలేక పోతున్నారని అన్నారు. 74 ఏండ్లు పూర్తయిన ఓ గొప్ప నాయకుడిపై జగన్ చేస్తున్న పైశాచికత్వానికి మూల్యం చెల్లించుకోకతప్పదని కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. చంద్రబాబుకు తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని ఆయన ఆలోచనలు, ఇప్పటి తరానికి.. రాబోయే తరానికి దిక్సూచి అని జ్ఞానేశ్వర్ కొనియాడారు. కక్షసాధింపులో భాగంగా బాబుపై పెట్టిన అక్రమ కేసులు త్వరలో వీగిపోవడం ఖాయమని జ్ఞానేశ్వర్ తెలిపారు. కడిగిన ముత్యంలా సీబీఎన్ బయటికి రావడం ఖాయమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కూడా ఖాయమని జ్ఞానేశ్వర్ ధీమా వ్యక్తం చేశారు.

**పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నాం :**

ఇందులోనూ జనాభా ప్రాతిపదికన బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాల మహిళకు వాటా ఇవ్వాలి. దేశంలో మొదటిసారి స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు.వచ్చే ఎన్నికల నుండే దేశంలో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలి. అంటూ టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్వాగతించారు. ఈ మేరకు మంగళవారం మహిళా బిల్లుపై స్పందించిన ఆయన.. అసెంబ్లీ, పార్లమెంట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ఆహ్వానించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ రిజర్వేషన్లను వాయిదా వేయకుండా వచ్చే ఎన్నికల నుంచే అమలు చేయాలని ఆయన కోరారు. దేశంలోనే మొదటిసారిగా స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రవేశపెడుతున్న రిజర్వేషన్లలో ఆయా వర్గాల మహిళలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు.



**కడిగిన ముత్యంలా సీబీఎన్ బయటికి రావడం ఖాయం : టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ వెల్లడి**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ ఖండించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ చాలా దురదృష్టకరమైన సంఘటన అని ఆయన అభివర్ణించారు. టీడీపీ శ్రేణులకు, టీడీపీ అభిమానులకు, తెలుగు ప్రజలకు న్యాయ వ్యవస్థలపై పూర్తి నమ్మకం ఉందనికడిగిన ముత్యంలా సీబీఎన్ బయటికి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న మద్దతును చూసి తెలుగు రాష్ట్రాల్లోని అధికారపార్టీ నాయకులకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని వీరేష్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారం చేపట్టడం ఖాయమని వీరేష్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం పార్లమెంట్ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ స్వాగతించారు. ఇందులో జనాభా ప్రాతిపదికన బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాల మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, సెప్టెంబర్ 20 :: రాష్ట్రంలో ఏర్పడే సామాజిక పింఛనుల ఖాళీల్లో వారి భార్యలకు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. పంట రుణాల మాఫీ, ఎరువుల పంపిణీ, జిఓ 58, 59 అమలు, గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు, సాంఘిక సంక్షేమ ఇళ్ల స్థలాల పంపిణీ, తెలంగాణకు హరితహారం, గ్రామ పంచాయతీ భవనాలు, ఆయిల్ పామ్ తోటల తదితర అంశాల్లో సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్ బొజ్జా, రవాణా, రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయేంద్ర, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ హనుమంత రావు, సెర్ప్ సీఈవో గౌతమ్ పోట్రు, పీసీసీఎఫ్ (హెచ్‌హెచ్) సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సామాజిక పింఛనుల మంజూరిపై నిత్యం సమీక్షిస్తున్నందున, పింఛనుల ఖాళీల్లో వారి భార్యలకు వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతు రుణ మాఫీకై ప్రభుత్వం రూ. 19,446 కేటాయించిందని, అతితక్కువ సమయంలో ఈ రుణ మాఫీ ముమ్మరంగా కొనసాగుతోందన్నారు. రుణ మాఫీ పొందిన రైతులను వెంటనే కొత్తగా పంట రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ అంశంలో ఏర్పడే ఇబ్బందులను అధిగమించడానికి ప్రత్యేకంగా ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసి పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని, అయినప్పటికీ ఈ ఎరువుల పంపిణి సక్రమంగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

నిరుపేదలకు లబ్ది చేకూరే జీ.ఓ 58 క్రింద స్వీకరించిన దారఖాస్తులను వారం రోజులలోగా దర్యాప్తు పూర్తి చేసి పట్టాలను అందచేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5707 కొత్త గ్రామ పంచాయితీ భవనాలను మంజూరీ చేయడం జరిగిందని, వీటన్నింటి నిర్మాణాలను ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ క్రింద నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# స్క్రీనింగ్ కమిటీ సమావేశం.. త్వరలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

హైదరాబాద్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే గెలుపుగుర్రాలపై.. కాంగ్రెస్ దృష్టిసారించింది. నేడు, రేపు దిల్లీలో సమావేశం కానున్న స్క్రీనింగ్ కమిటీ.. అభ్యర్థుల ఎంపికను పూర్తిచేయనుంది. ప్రదేశ్ ఎన్నికల కమిటీ– పీఈసీ ప్రతిపాదనలపై ఇప్పటికే సర్వే పూర్తైనట్లు తెలుస్తోంది. సర్వేలు, సామాజిక, స్థానిక రాజకీయ స్థితిగతుల ఆధారంగా అభ్యర్థులను ఎంపికచేయనున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే 20కి పైగా నియోజకవర్గాల్లో పీఈసీ ఒక్కరి పేరునే సూచించినట్లు తెలుస్తోంది. వారిలోనూ ప్రత్యర్థులతో తలపడే శక్తిసామర్థ్యం ఉందా లేదా కోణంలోనూ సర్వే నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. 25 నుంచి 30 చోట్ల ఇద్దరి పేర్లు, దాదాపు 50 నియోజకవర్గాలకు ముగ్గురు, మరో 10 నుంచి 14 నియోజకవర్గాలకు నలుగురి పేర్లను.. స్క్రీనింగ్ కమిటీకి పీఈసీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

ఈ మొత్తంగా కలిపి దాదాపు 300 మంది పేర్లను ప్రదేశ్ ఎన్నికల కమిటీ.. స్క్రీనింగ్ కమిటీకి సిఫారసు చేసినట్టుగా విశ్వసనీయవర్గాల సమాచారం. స్క్రీనింగ్ కమిటీ ఇవాళ రేపు రెండు రోజులు సమావేశం కొనసాగినప్పటికీ పీఈసీ జాబితా నిశితంగా పరిశీలించి అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి రానుంది. వన్? నేషన్.. వన్? ఎలక్షన్ విధానములో జమిలి ఎన్నికలు వస్తున్నట్లు ప్రచారం అవుతుండటంతో.. కేంద్రం వ్యవహరిస్తున్న తీరును దృష్టిలో ఉంచుకొని స్క్రీనింగ్ కమిటీ కేంద్ర ఎన్నికల కమిటీకే నివేదించనుంది.

పీఈసీ జాబితాని నిశితంగా పరిశీలించి కేంద్ర ఎన్నికల కమిటీకి.. కాంగ్రెస్? స్క్రీనింగ్ కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగా మొదటి జాబితా విడుదల చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. టికెట్లకోసం పోటీపడుతున్న ఆశావహుల్లో కొందరు ఢిల్లీ బాటపట్టారు. ప్రధానంగా స్క్రీనింగ్ వద్ద తమ గురించి ప్రస్తావించి టికెట్ వచ్చేటట్టుగా చూడాలని.. ఏఐసీసీ నేతలను ఆశావహులు కోరుతున్నారు.

‘100 రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఇంటికే’కొందరు నాయకులు



దిల్లీ వెళ్లి స్క్రీనింగ్ కమిటీకి సిఫార్సు చేసుకునే పనిలో.. తీరిక లేకుండా ఉన్నట్లు తెలుస్తోంది. సర్వేలు స్థానిక, రాజకీయ పరిణామాలు, సామాజిక సమీకరణాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని కర్ణాటకలో తరహాలో పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక జరిగితే.. పైరవీకారులకు ఏమాత్రం చోటుండదని పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

గెలవలేని, ప్రజాబలం లేని వారికి.. టికెట్ ఇవ్వకుండా నిలువరించడం, ప్రజల్లోకి సానుకూల వాతావరణాన్ని తీసుకెళ్తే.. పార్టీ గ్రాఫ్ మరింత పెరిగే అవకాశాలున్నాయని సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతుండడంతో దిల్లీలోనే ఈ స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది.

స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ ఎంపీ మురళీధరన్, సభ్యులు బాబా సిద్ధిఖి, జిగ్నేష్ మేవానిలతో పాటు.. ఎంపీలు ఉత్తమ్?కుమార్?రెడ్డి, రేవంత్? రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్? మాణిక్?రావు ఠాక్రేతో పాటు ముగ్గురు ఏఐసీసీ ఇంఛార్జ్? కార్యదర్శులు స్క్రీనింగ్ కమిటీలో పాల్గొనాల్సి ఉంది. దీంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాత్రమే దిల్లీకి వెళ్లాల్సి ఉంది.

# లోక్‌సభలో నారీ భేరి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం.. మూడింట రెండొంతుల మెజారిటీతో బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అసదుద్దీన్ ఒవైసీ, ఎన్‌కే ప్రేమచంద్రన్, సౌగతరాయ్, ఏఎం ఆరిఫ్, ఈటీ మొహమ్మద్ బషీర్ వంటివారు ఈ బిల్లుకు సవరణలు ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో.. బిల్లు ఆమోదం పొందిన అనంతరం స్పీకర్ ఓం బిర్లా ఎన్‌కే ప్రేమచంద్రన్ ప్రతిపాదించిన సవరణ గురించి విశదీకరించాలని అడిగారు. బిల్లులో మూడొంతుల సీట్లు అనే పదానికి ముందు ‘దాదాపు’ అనే పదాన్ని తీసేసి, దాని స్థానంలో ‘మాండేటరీ’ అనే పదాన్ని ఉంచాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి అమిత్ షా వివరణ ఇచ్చారు. భవిష్యత్తులో డీలిమిటేషన్ కమిషన్ నిర్ణయం మేరకే నడుచుకోవాల్సి ఉంటుంది కాబట్టే తాము ‘దాదాపు’ అనే పదాన్ని ఉంచామని అమిత్ షా తెలిపారు. ఒవైసీ తాను ప్రతిపాదించిన సవరణపై డివిజన్ కోరగా.. ‘మీ వైపు ఎవరూ లేరు’ అని స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

విపక్షాలపై స్మృతి ఆగ్రహం

మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణమే అమలు చేయాలన్న విపక్షాల డిమాండ్‌పై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ బిల్లును అమలు చేయాలన్నా రాజ్యాంగ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సబ్ కోటా ఉండాలన్న డిమాండ్లపైనా మండిపడ్డారు. మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించాలని ఎస్పీ డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. విపక్షాలు దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని దుయ్యబట్టారు. మతాల ఆధారంగా రిజర్వేషన్ కల్పించడాన్ని రాజ్యాంగం నిషేధించిన విషయం కూడా వారికి తెలియదా? అని ప్రశ్నించారు. ఇక, రిజర్వేషన్ల బిల్లును తామే ముందు తెచ్చామంటూ సోనియా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. “విజయాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు చాలా మంది ముందుకొస్తున్నారు. అదే ఓటమి ఎదురైతే ఎవరూ రారు” అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

## అన్నదమ్ముల్లా కలిసి ఉన్నాం.. చిచ్చుపెట్టేలా మాట్లాడొద్దు.. : రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి


(మొదటి పేజీ తరువాయి)

నీటి వివాదాలు, నీటి కేటాయింపులు చేశారా? అంటూ నిలదీశారు. తెలంగాణకు ఏమైనా ప్రత్యేక కేటాయింపులు చేశారా ? అంటూ ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందన్నారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయినా అందరం కలిసే ఉంటున్నామన్నారు. చంద్రయాన్–3 విజయం దేశానికి గర్వకారణమన్నారు. ప్రపంచానికి మన సాంకేతిక పరిజ్ఞానాన్ని చాటిచెప్పామన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలను బీఆర్ఎస్ అభినందిస్తున్నామన్నారు.

# చాయ్‌తో బిస్కెట్లు తింటున్నారా..?

## బిగ్ షాకింగ్ న్యూస్ మీకోసమే..





బ్రిటన్ సెప్టెంబర్ 20ఈరోజు ప్రతినిధి: ఆరోగ్యం చాయ్.. చాయ్.. చాయ్.. ఎవరండీ చాయ్‌ని ఇష్టపడని వారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది చాయ్ తాగనిదే తమ రోజులు మొదలు పెట్టారు. అందుకే చాయ్ మీద ఎన్నో పాటలు కూడా వచ్చాయి. ఉదయం నిద్ర లేవగానే చాయ్ తాగి.. మిగతా పనులు పూర్తి చేసుకుంటారు. అయితే, కొందరు చాయ్ మాత్రమే తాగితే.. మరికొందరు ఆ చాయ్‌లో బిస్కెట్, బ్రెడ్, అప్పలు వేసుకుని తింటారు. అయితే, చాయ్ తాగితే రిలాక్స్ అవుతారు. బ్రెయిన్ రిఫ్రెష్ అవుతుంది. ఇక ఆ చాయ్‌లో బిస్కెట్ తింటూ ఆస్వాదించే వారు చాలా మందే ఉన్నారు. తినేందుకు బాగానే ఉంటుంది. అయితే, ఆరోగ్య పరంగా చాలా ప్రమాదం అంటున్నారు వైద్య నిపుణులు. తాజాగా ఓ పరిశోధనలో చాయ్ బిస్కెట్ కలిపి తినడం ప్రమాదకరం అని తేలింది. టీతో పాటు బిస్కెట్లు, స్నాక్స్ తినడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. బ్రిటన్‌లో ఈ అంశంపై ఓ అధ్యయనం తెలిపింది. ఈ అధ్యయనం తరువాత.. బ్రిటీష్ ప్రభుత్వం ఫుడ్ మెనూ నుండి బిస్కెట్లు, కేక్‌ల వంటి స్నాక్స్‌ను తొలగించాలని యోచిస్తోంది. లండన్ పరిశోధకులు 850 మందికి పైగా ఆహారపు అలవాట్లను అధ్యయనం చేయడం ద్వారా ఈ నిర్ధారణకు వచ్చారు. ప్రతి నలుగురిలో ఒకరికి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనం కనుగొంది. మరి ఇలా ఎందుకు జరుగుతోంది? పరిశోధకులు ఏం చెప్పారో ఇప్పుడు తెలుసుకుందాం..

రక్తంలో చక్కెర స్థాయి పెరగడం..

జంక్ ఫుడ్ ఎక్కువగా తినే వారు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని అధ్యయనంలో తేలింది. ఈ వ్యక్తులలో, స్ట్రోక్, గుండె జబ్బులు, ఊబకాయం వచ్చే ప్రమాదం కూడా పెరుగుతోంది. అంతే కాదు వీరిలో బ్లడ్ షుగర్ లెవెల్ కూడా ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

చాలా లోతైన విశ్లేషణలో, కొంతమంది ఆరోగ్యకరమైన ఆహారం తిన్నప్పటికీ ఎల్లప్పుడూ అనారోగ్యంతో ఉంటారు. ఎందుకంటే వారు టీతో పాటు బిస్కెట్లు లేదా వేయించిన ఆహారాన్ని తింటారు. ఇందుకోసం పరిశోధకులు 854 మంది ఆహారపు అలవాట్లపై చాలా రోజులుగా పరిశోధన జరిపారు. వారిలో 95 శాతం మంది సరైన సమయానికి ఉదయం భోజనం చేశారు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషనిస్ట్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం.. 26 శాతం మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటారు. అయితే ఫ్రైస్ వంటి అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం ద్వారా పోషకాలన్నింటినీ వృధా చేస్తున్నారని లండన్లోని కింగ్స్ కాలేజ్ పరిశోధకులు తెలిపారు. ఈ వ్యక్తుల ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని చెబుతున్నారు.

చాలా మంది ప్రజలు కుకీలు, పండ్లు, గింజలు,చీజ్, వెన్న, కేక్, బిస్కెట్లు, కేకులు మొదలైన వాటిని అల్పాహారం కోసం తింటారు. వీటి కారణంగా వారి రక్తంలో చక్కెర పెరుగుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

# ఇది రాజీవ్ కల.. మహిళా బిల్లుకు మద్దతుగా నిలుస్తా..: సోనియా గాంధీ



న్యూఢిల్లీ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: ప్రజాస్వామ్య భారతాన నవశకం మొదలు కాబోతోంది.. ఆకాశంలో సగం, అన్నింటా సగమని గౌరవించుకునే మన మహిళా లోకం కల సాకారం కాబోతోంది. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇవాళ మోక్షం లభించనుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు నారీశక్తి వందన్ ను మోడీ ప్రభుత్వం నూతన పార్లమెంట్‌లో మంగళవారం ప్రవేశపెట్టగా.. లోక్ సభలో చర్చ ఇవాళ మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఈ చర్చలో భాగంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజీవ్ గాంధీ కలల బిల్లు అంటూ పేర్కొన్నారు. లోక్‌సభలో సోనియా గాంధీ ప్రసంగిస్తూ.. ఈ బిల్లుకు నేను మద్దతుగా నిలుస్తానని ఆమె చెప్పారు. భారతీయ మహిళ ప్రయాణం చాలా సుదీర్ఘమైనది. మహిళలు అందరి సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. ఈ బిల్లును నా జీవిత భాగస్వామి రాజీవ్ గాంధీ తీసుకొచ్చారు. ఇది నా జీవితంలో చాలా కీలకమైన క్షణం. ఈ బిల్లు ఆమోదం పొందితే రాజీవ్‌గాంధీ నెరవేరని కల నెరవేరుతుంది. అంటూ సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. భారతీయ స్త్రీలకు హిమాలయాలంత సహనం ఉంది. నవ భారత నిర్మాణంలో స్త్రీలు పురుషులతో భుజం భుజం కలిపి పోరాడారు. మహిళలు కష్టాల భారంలో మునిగిపోతూనే అందరి కోసం పోరాడారంటూ సోనియా గాంధీ పేర్కొన్నారు. కష్టకాలంలో మహిళలు మహాత్మాగాంధీ, నెహ్రూ, పటేల్ కలలను సాకారం చేసేందుకు పాటుపడ్డారు. ఇందిరా గాంధీ వ్యక్తిత్వమే ఇందుకు ఉదాహరణ. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కూడా బిల్లు తెచ్చి ఓటమి పాలైంది. అది ఇప్పుడు రావడం.. దాని గురించి చర్చ జరగడం ఆనందంగా ఉంది, కానీ ఆందోళన ఉంది. అలాంటి మహిళ రాజకీయ బాధ్యత కోసం 13 ఏళ్లుగా ఎదురు చూస్తోందంటూ ప్రశ్నించారు. ఇప్పుడు ఈ బిల్లు గురించి.. ఎన్ని సంవత్సరాలు, 2 సంవత్సరాలు, 4 సంవత్సరాలు, 8 సంవత్సరాలు.. ఎన్నాళ్ళు వేచి ఉండాలని అడుగుతున్నారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ బిల్లును వెంటనే అమలు చేయాలన్నది తమ డిమాండ్ అంటూ పేర్కొన్నారు. దీనితో పాటు, కుల గణన చేయడం ద్వారా ఎస్సీ ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని సోనియా గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని అడ్డంకులు తొలగించి బిల్లును అమలు చేయాలని ప్రభుత్వానికి సోనియా విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారతకు సంబంధించిన బిల్లు మేఘ్వాల్ ముందుగా లోక్‌సభలో చర్చను ప్రారంభించిన న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇది మహిళా సాధికారత బిల్లు అంటూ పేర్కొన్నారు. ఇది ముఖ్యమైన బిల్లు.. మహిళా సాధికారత కోసం అనేక పథకాలు ఉన్నాయి. చట్ట సభల్లో సీట్ల సంఖ్య పెరుగుతుంది. మహిళా రిజర్వేషన్ కింద సీట్లు 33 శాతం సీట్లు మహిళలకే దక్కుతాయంటూ పేర్కొన్నారు.

## వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు

**బాలు నాయక్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం.**



వైరా డివిజన్ సెప్టెంబర్ 20ఈరోజు ప్రతినిధి: కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండ గ్రామంలో రెండో వార్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా వార్డు మెంబర్ బాలునాయక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో తొమ్మిది రోజులపాటు నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు.మొదటిరోజు డాక్టర్ పోలగాని శ్రీనివాస్ దంపతులు, సురేందర్ మనియార్ దంపతులు ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు..అన్నదానం ఏర్పాటు చేసిన డాక్టర్ శ్రీనివాస్, సురేందర్ మనీయార్ ను రెండో వార్డు ప్రజలు



కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, కాంగ్రెస్ ఆదివాసి గిరిజన సెల్ మండల అధ్యక్షుడు వాంకుడోతు గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు దేగల ఉపేందర్ యాదవ్, మర్సకట్ల రోశయ్య, గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్, బానోతు రవి నాయక్, రామ్ సింగ్ పర్షియా, సెట్ రామ్, భావుసింగ్, యువకులు వీర భార్గవ్, అఖిల్, ఉదయ్, కుటుంబరావు, విష్ణు, హర్ష, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు..

## భారత్ చంద్రుడిని చేరుకుంటే.. పాక్ మాత్రం ప్రపంచాన్ని ఆడుక్కుంటోంది



పాకిస్తాన్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌పై ఆ దేశ మాజీ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు భారత్ చంద్రుడిని చేరి, జీ20 సమావేశాలను సైతం జరుపుతుంటే.. పాకిస్థాన్ మాత్రం ప్రపంచం ముందు అడుక్కుంటోందని వ్యాఖ్యానించారు. పాక్? ఇలా ఆర్థిక గందరగోళాన్ని ఎదుర్కోడానికి దేశంలోని మాజీ జనరళ్లు, కొందరు న్యాయమూర్తులే కారణమని ఆయన విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ముస్లిం లీగ్ పార్టీ సమావేశంలో లండన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్?లో నవాజ్? ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయన పాక్ దీన స్థితిని ప్రస్తావించారు.పాకిస్థాన్ ప్రధాని నేడు దేశ విదేశాలు తిరుగుతూ నిధుల కోసం వేడుకొంటున్నారు. భారత్ సాధించిన ఘనతను పాకిస్థాన్? ఎందుకు సాధించలేకపోయింది? దీనికి బాధ్యులు ఎవరు?అంటూ లాహోర్‌లో సమావేశమైన పార్టీ ముఖ్యులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు.వాజ్‌పేయి ప్రధాని అయినప్పుడు.. భారత్ వద్ద ఉన్న విదేశీ మారక నిల్వలు కేవలం బిలియన్ డాలర్లు మాత్రమే. కానీ ఇప్పుడు భారత్ విదేశీ మారకం విలువ సుమారు 600 బిలియన్ డాలర్లు. భారత్ ఎక్కడకు చేరింది.. మనం ఎక్కడున్నాం? అంటూ నవాజ్? ప్రసంగిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు.తన ఉద్వాసన వెనుక నలుగురు న్యాయమూర్తులు, అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ ఖమర్ జావేద్ బజ్వాతోపాటు ఐఎస్ఐ చీఫ్ జనరల్ ఫయాజ్ హమీద్ ఉన్నారంటూ ఆరోపించారు. పాక్? ఈ దుస్థితికి చేరుకోడానికి కారణమైన ఈ అధికారులు జవాబుదారీ వహించాల్సి ఉంటుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని నవాజ్ ధీమా వ్యక్తం చేశారు. పాకిస్థాన్? తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. అంతకుముందు శ్రీలంక పరిస్థితి ఎలా తయారైందో .. ప్రస్తుతం పాక్? కూడా అదే దిశగా వెళుతోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతోపాటు భౌగోళిక, రాజకీయ సమస్యలతో దాయాది దేశం విలవిలలాడుతోంది. దీంతో అప్పట్లో ఇంధన పొదుపు కోసమని ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యుత్ వాడకంపై ఆంక్షలు విధించారు. అంతే కాకుండా అమెరికాలోని తమ పాత రాయబార కార్యాలయాలను కూడా పాక్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది.

## దశదిన కర్మల పాల్గొన్న కాంగ్రెస్ నాయకురాలు విజయ బాయి



వైరా డివిజన్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నయ్య కొడుకు సూతకాని రజినీకాంత్ దశదిన(పెద్దకర్మ) కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి . వారితోపాటు రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ,మిట్టపల్లి నాగి ,దార్ణ శేఖర్ , ఘణిత సైదులు , పోలా శ్రీనివాసరావు , జాలాది రామకృష్ణ, దార్ల శేఖర్ , రవి కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# హైదరాబాద్ నగరంలో పరుగులు తీయనున్న గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు

**పర్యావరణ హితమైన బస్సులను అందుబాటులోకి తెస్తోన్న టీఎస్ఆర్టీసీ**

**20న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం**

**నగరవాసులకు మరింత సుఖవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణం**




హైదరాబాద్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పర్యావరణ హితమైన బస్సులను పెంచే దిశలో టి.ఎస్.ఆర్టీసీ కసరత్తు చేసి ఆ దిశగా అడుగులు వేస్తోంది. నగరవాసుల కోసం నూతనంగా "గ్రీన్ మెట్రో లగ్జరీ" ఏసీ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. బుధవారం నుంచి ఈ బస్సులు నగరంలో పరుగులు తీయనున్నాయి. మొత్తం 50 గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ సర్వీసుల్లో మొదటి విడతగా 25 బస్సులు వస్తున్నాయి. బుధవారం రోజు (ఈ నెల 20న) ఈ బస్సుల్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గచ్చిబౌలి స్టేడియం దగ్గర ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎం.ఎల్.ఎ, వీసీ అండ్ ఎండీ వి.సి.సజ్జనర్, ఐ.పి.ఎస్ కూడా పాల్గొంటున్నారు. పర్యావరణ హితం, కాలుష్య నివారణతో పాటు ప్రయాణీలకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించనున్నాయని, మిగిలిన 25 బస్సులు నవంబరు నాటికి అందుబాటులోకి రాగలవని టి.ఎస్.ఆర్టీసీ ప్రకటించింది. ఈ బస్సులు వంద శాతం వాయు కాలుష్యాన్ని వెదజల్లవు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 225 కిలోమీటర్లు ప్రయాణించే సౌలభ్యం ఉంటుంది. 3గంటల నుంచి 4 గంటల లోపు వంద శాతం పూర్తి ఛార్జింగ్ అవ్వడమే కాకుండా క్యాబిన్ , సెలూన్‌లో రెండు చోట్ల సెక్యూరిటీ కెమెరాలు, ఒక నెల బ్యాకప్ సదుపాయాలు కలిగి ఉన్నాయి. ప్రయాణంలో ఆహ్లాదాన్ని పంచే గ్రీన్ లగ్జరీ ఏసీ బస్సుల ప్రత్యేకతలివే.12 మీటర్ల పొడవు గల ఈ గ్రీన్ లగ్జరీ ఏసీ బస్సులు అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. 35 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో ప్రతి సీటు వద్ద మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు రీడింగ్ ల్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు ప్రతి సీటు వద్ద పానిక్ బటన్ సదుపాయం ఉంది. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూంనకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రతి బస్సులోనూ 2 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంటుంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్ఈడీ బోర్డులుంటాయి. అందులో గమ్యస్థానాల వివరాలు కనిసిస్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సుల్లో ఉంటుంది.

## యథాప్రజ తథా నేత అని వ్యాఖ్యానించిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్




డిల్లీ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: ప్రజలు అవినీతిపరులైతే నేతలు హరిశ్చంద్రులవుతారా? డబ్బులకు అమ్ముడుపోయి ఓటేస్తే.. నేత దొంగ కాకుండా హరిశ్చంద్రుడవుతాడా? రూ.500/1000 లకు ఓటును అమ్ముకొని నేతను మాత్రం హరిశ్చంద్రుడుగా ఉండమనడం అన్యాయం ఓటరు అవినీతిపరుడైతే రాజకీయనేతలూ అవినీతిపరులవుతారు – రూ.500లకు ఓటు అమ్ముకుంటే.. మీ నేత, మీ గౌరవ మర్యాదలను రూ.5 వేలకు అమ్ముకుంటాడు. చికెన్ బిర్యానీకి, మద్యం బాటిల్ కి ఓటేసేవారికి.. నేతలను నిలదీసే అధికారం లేదు – సమాజం ఎలా ఉంటే నేతలూ అలానే ఉంటారు – ఓటేయడానికి నేతలు డబ్బులిచ్చినప్పుడు.. ఉచిత ప్రభుత్వ పథకాలకూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తారు. ప్రజలు మాత్రం దొంగలుగా ఉండి నేతలను మాత్రం బాధ్యతాయుతంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్.

## పేద ప్రజలకు ఎంతో ఆసరాగా బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు

**రూ. 2,32,26,912 లక్షల విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్**



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: నియోజకవర్గం పరిధికి చెందిన 232 మంది లబ్ధిదారులకు రూ. 2,32,26,912 విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ చెక్కులను చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం.. పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు.. పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, డివిజన్ అద్యేక్షులు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పోడు ఉద్యమాన్ని మహాసభలో వివరించిన భూక్యా వీరభద్రం

**అభినందనలు తెలిపిన ఆదివాసి గిరిజన జాతీయ మహాసభ.**




వైరా డివిజన్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: తమిళనాడు రాష్ట్రం నమక్కల్ లో రెండో రోజు జరుగుతున్న జాతీయ మహాసభలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, అటవీ హక్కుల చట్టాన్ని అమలు కోసం తెలంగాణ గిరిజన సంఘం ఇతర ప్రజాసంఘాలు రాజకీయ పక్షాలతో కలసి ఐక్యంగా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడి అనేక నిర్బంధాలను ఎదుర్కొని గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు సాధించడంలో తెలంగాణ జరిగిన సంఘం కీలకపాత్ర పోషించిందని ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ మహాసభలో ప్రతినిధిగా పాల్గొన్న పోడు ఉద్యమ నేత తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలంగాణ రాష్ట్రం తరపున మహాసభలో వివరించారు. వైరా నియోజకవర్గంలో కారేపల్లి కొణిజర్ల ,ఏన్కూరు జూలూరుపాడు జరిగిన పోడు ఉద్యమం గురించి వివరించారు.రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై నిర్వహించిన పోరాటాలను మహాసభ దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణలో నిర్వహించిన పోడు, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, విద్యా వైద్యం ఉపాధి కొరకు జరిగిన పోరాటాలను మహాసభ అభినందించింది అని ఆయన తెలిపారు.



రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కొరకు ఐటీడీఏ లు సాధనే లక్ష్యంగా పోరాడుతామని, రాష్ట్రంలోని గిరిజనులు, మేధావులు ,ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, యువకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు .గిరిజన ఉద్యమాలను బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలో జాతీయ నాయకులు వివిధ ప్రజా సంఘాల నేతలు, మరియు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మా నాయక్, జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, జిల్లా కమిటీ సభ్యురాలు భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు

ఈరోజు


సంపాదకీయం

గురువారం 21, సెప్టెంబరు 2023

## దళితులపై దాడులకు అవ్యక్త సమ్మతి !

హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గచ్చిబౌలి. బడాబడా సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నీ అక్కడే ఉన్నాయి. అలాంటి గచ్చిబౌలిని ఆనుకొని ఉన్న వట్టినాగులపల్లి గ్రామంలో మాత్రం కులపిచ్చి ముదిరి పాకానపడ్డది. దళితులు కూడా బొడ్రాయి పండుగలో పాల్గొనాలి అనుకోవడం అగ్రవర్ణాలకు ఆగ్రహం తెప్పించింది. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందితేనేమి, ఎకరం కోటి పలికితేనేమి, మేం మాత్రం మారమనే కొన్ని గొంతులు దళితులపై విషం చిమ్మాయి. 'మీరెంత మీ బతుకెంత?' అంటూ దళితులపై విరుచుకుపడ్డాయి. దీంతో చిలికి చిలికి గాలివాన తుఫానైనట్టు గొడవ పెరిగి పెద్దదైంది. ప్రస్తుతం గచ్చిబౌలి పోలీస్ స్టేషనుకు చేరింది. దళితులపై రాళ్లు, కర్రలతో దాడి చేసిన అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతారా అన్నది ఇప్పుడు సందేహాత్మకంగా మారింది. చట్టాలు బాధితులనే కాపాడాలనే రూలేం లేదు. అవి కొన్నిసార్లు దోషులకు కూడా వరమవుతుంటాయి. ఇప్పుడు తెలంగాణలో ఎక్కడ చూసినా ఈ ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టానికి 41సీఆర్పీసీ అనేది అడ్డంకిగా మారుతోంది. అది అగ్రవర్ణాలకు వరంగా తయారైంది. ఎస్సీఎస్టీ అట్రాసిటీలో భాగంగా ఏడేళ్ల లోపు శిక్షపడితే వారికి కోర్టుల ప్రమేయమే అవసరం లేకుండా స్టేషనే బెయిల్ ఇవ్వొచ్చని చట్టంలో ఉంది. దీంతో అగ్రవర్ణాలు హాయిగా ఏ ఎమ్మెల్యే చేతనో, మినిస్టర్ చేతనో ఫోన్ చేయించుకొని ఏ కేసూ లేకుండా 'స్టేషన్ బెయిల్' మీద బయటికి రావచ్చు. మరింతమంది దళితుల మీద దాడులు చేయొచ్చు! ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్నది ఇదే. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఎక్కడైనా పని చేయవచ్చేమోగాని, తెలంగాణలో కాదన్నట్టుగా మారింది పరిస్థితి. అంటే ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించాలంటే దళితులపై హత్యన్నా జరగాలి, లేదా హత్యాప్రయత్నమన్నా జరగాలి. లేకుంటే దోషులపై ఎలాంటి కేసులూ ఉండవు. దేశంలో ఏదో ఒక మూల ప్రతీ మూడు నిముషాలకు ఒక దళితుని మీద దాడి జరుగుతోందని, ప్రతీరోజు ఒక దళితుని ఇల్లు తగులపెట్టబడుతోందని, ప్రతీ వారం రోజులకు ఒక దళిత మహిళ అత్యాచారానికి గురవుతోందని నేషనల్ ఎస్సీ కమీషన్ వెల్లడించింది. తాజాగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న సందర్భాల్ని కూడా పై జాబితాలో చేర్చాల్సి ఉంది. దళితులకు రక్షణను కల్పించాల్సిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది పాలకులే. ఏడేండ్ల లోపు శిక్షపడితే స్టేషన్ బెయిల్ ఇవ్వడమే అడ్డంకిగా మారుతున్నది. తాజాగా వట్టినాగులపల్లిలో దళితుల మీద దాడిలో కూడా దోషులకు ఇదే వరం కానుంది. దేశవ్యాప్తంగా దళితులకు కనీస రక్షణ కరువవుతున్నది. మోదీ ప్రధాని అయ్యాక సుమారు రెండు లక్షల దాడులు జరిగినట్టు కేంద్ర సామాజిక న్యాయ శాఖే ప్రకటించింది. ప్రతీ చిన్న విషయంలోను దళితులనే టార్గెట్ చేయడం బీజేపీ పాలనలో పరిపాటిగా మారింది. దేశాన్ని విస్మయానికి గురిచేసిన గిరిజనుడిపై మూత్ర విసర్జన, మణిపూర్‌లో ఇద్దరు గిరిజన యువతులను వివస్త్రలుగా చేసి ఊరేగించిన ఘటన వంటివన్నీ ఇందులో భాగమే. అయినా సరే వీటి మీద మన మోదీగారు నోరు విప్పరుగాక విప్పరు. అదే సనాతన ధర్మం అంశంలో మాత్రం దాడులు తిప్పి కొట్టాలంటూ దేశ ప్రజలను రెచ్చగొట్టడంలో ముందుంటారు. మోదీ కంటే మేమేమి తక్కువ తినలేదన్నట్టుగా వ్యవహరిస్తోంది తెలంగాణ సర్కార్. అందుకే గడిచిన తొమ్మిదేండ్లలో, అంటే 2014 నుంచి నేటి వరకు, అక్షరాలా ఏడు వేలకు పైగానే తెలంగాణలో దళితులపై దాడులు జరిగినట్టు కేసులు తెలియజేస్తున్నాయి. తెలంగాణలో కేసీఆర్ అండ చూసుకొని అగ్రవర్ణ పెత్తందారులు రెచ్చిపోతున్నారనడానికి ఇంతకంటే ఏం సాక్ష్యం కావాలి! ఇందులో భాగంగానే వట్టినాగులపల్లి వంటి చోట దాడులు జరుగుతున్నాయి. ఒక్క హైదరాబాద్ పరిసరాల్లోనే కాదు తెలంగాణ వ్యాప్తంగా ఇదే సీన్ రిపీట్ అవుతున్నది. స్వయంగా సీఎం ఇలాకా అయిన మెదక్ జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దళితులు వండిన అన్నం తినం అని అగ్రవర్ణాలు మొండికేశాయి. ఇదెక్కడి దుర్మార్గమని ప్రశ్నిస్తే దళితులను సామూహిక కుల బహిష్కరణ చేశారు. ఇక రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మల్కాపురం గ్రామంలో దళితులు బోనాల జాతర చూడడానికి పోతే అగ్రవర్ణాలు దాడులు చేసి కొట్టారు. ఇట్లా తెలంగాణలో నిత్యం దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నా, పాలకులుగానీ, పోలీసులుగానీ పట్టించుకోవడం లేదు. నిందితులను కనీసం అరెస్ట్ చేయడం లేదు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో దళితులు, గిరిజనులపై దాడులు జరిగితే బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే వారి ఇండ్లు ధ్వంసానికి గురైతే వారికి పునరావాసం ఏర్పాటు చేయాలని ఉంది. అయినా సరే పాలకులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలో ఎస్సీఎస్టీలపై జరిగిన దాడుల్లో నష్టపోయిన బాధితుల కోసం కేంద్ర సామాజిక న్యాయ శాఖ ఇటీవల రూ.150కోట్లు మంజూరు చేసింది. మరి నిధుల దారిమళ్లింపు అలవాటైన మన రాష్ట్ర పాలకులు వాటిని ఎప్పటిలాగే వేరే పనులకు ఉపయోగించే ప్రయత్నం చేశారు. ఇట్లా అయితే ఇక బాధితులకు న్యాయం ఎట్లా జరుగుతుందో పాలకులకే తెలియాలి. దీనిపై సోషల్ జస్టిస్ మినిస్ట్రీ కూడా తెలంగాణ పాలకులను నిలదీసింది. అయినా వారి దగ్గర సమాధానం లేదు. తెలంగాణలో దళిత, గిరిజనుల రక్షణ ఎంతటి అధ్వానంగా ఉందో తెలిపేవి రెండు విషయాలు: 1) హైపవర్ కమిటీ 2) ఎస్సీ ఎస్టీ కమిషన్. ఈ రెండూ కూడా ప్రస్తుతం పనిలో లేవు. హైపవర్ కమిటీకి స్వయంగా ముఖ్యమంత్రే చైర్మన్‌గా ఉండి ప్రతీ ఆరునెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించాలి. దానిని పెడచెవిన పెట్టారు. ఇక గత చైర్మన్ పదవీ కాలం ముగిసిన తరువాత ఇప్పటి వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను నియమించలేదు. దీంతో తెలంగాణలో కుల వివక్ష తాలూకు కేసులకు విరామం అన్నదే లేదు. దళితులపై తెలంగాణలో ఏదో ఒక గ్రామంలో దాడి జరుగుతూనే ఉన్నది. కొన్ని ఊర్లల్లో ఇప్పటికీ దళితులకు చెట్ల కింద, మిగిలిన కులాలకు సెలూన్లలోను వేరుగా బార్బర్లు కటింగ్ చేస్తున్నారు. అలాగే వీడీసీ కమిటీల పేర దళితులను కుల బహిష్కరణ చేస్తున్నారు. దీనికి కారణం పాలకులకు దళిత, గిరిజనులపై ఉన్న నిర్లక్ష్యమే అన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. అందుకే నిత్యం ఎక్కడ చూసిన దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇవి ఇలాగే కొనసాగితే దళితులను ఊచకోత కోసినా సభ్య సమాజం అది సహజమైన పరిణామంగానే భావించే అవకాశం లేకపోలేదు. తక్షణమే పాలకులు మేల్కొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి. ముఖ్యంగా దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిని అరెస్టులు చేసి కేసులుపెట్టాలి. తద్వారా మాత్రమే దళిత సమాజానికి ఒక భరోసా లభిస్తుంది.


# కొత్త భవనంలోనూ పాత వాసనలే!




ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అనుకుంటున్న మన దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రతీ విషయంలోనూ ఎందుకింత రహస్య ధోరణితో వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఎందుకు నిర్వహించాలనుకున్నారో మంగళవారం ఆయన ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు స్పష్టంగా అర్థమైంది. కొద్ది రోజుల క్రితం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ ప్రకటించిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండాలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రస్తావనే లేదు. నిజానికి మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికలపై దృష్టి సారించిందని కొద్ది రోజులుగా ఉధృత ప్రచారం జరుగుతూ వచ్చింది. జమిలి ఎన్నికల గురించి అందరూ ఆలోచిస్తున్న వేళ మోదీ కేబినెట్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండాలో ప్రస్తావించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి సమావేశాలు ప్రారంభమయ్యే వరకూ రహస్యంగా ఉంచి సమావేశాల రెండో రోజు అనుబంధ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఏమిటి? బిల్లుపై అందరి ఏకాభిప్రాయం కావాలనుకుంటున్న మోదీ ప్రభుత్వం కనీసం అఖిలపక్ష సమావేశంలోనైనా ఆ బిల్లు గురించి ఎందుకు ప్రస్తావించలేదు? నిజంగా నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం కోసం కానీ, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టేందుకు కానీ, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. శీతాకాల సమావేశాల్లోనే నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించి, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినా మోదీ ప్రభుత్వానికి ఆ రెండింటికి సంబంధించిన ఘనత దక్కి ఉండేది. బహుశా ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనం పొందడం బిజెపి ఉద్దేశం కావచ్చు. లేకపోతే ఇంత హడావిడిగా ఈ బిల్లును ప్రవేశపెట్టాల్సిన అవసరం లేదు. లేదా మరో రహస్య ఎజెండా ఈ ప్రభుత్వం ముందుండవచ్చు. జనగణన, ఆ తర్వాత జరిగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ జరుగుతుందని చెప్పిన మోదీ ప్రభుత్వం ఇంతవరకూ జనగణనను ఎందుకు ప్రారంభించలేదు? లభిస్తున్న సంకేతాలను బట్టి వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల లోపు జనగణన చేయడం సాధ్యమయ్యే అవకాశాలు కనపడడం లేదు. భారత రిజిస్ట్రార్ జనరల్ మాటిమాటికీ జనగణనను వాయిదా వేస్తూ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖలు రాస్తున్నారు. కేంద్రం కూడా ఈ ఏడాది బడ్జెట్‌లో జనగణనకు కేటాయించిన నిధులను భారీగా తగ్గించి ఇప్పట్లో జనగణన చేసే ఉద్దేశం లేదని పరోక్షంగా ప్రకటించింది. మరో వైపు జనగణన చేస్తే ఓబీసీల జనగణన చేయాల్సి ఉంటుందని భావించినందువల్లే బిజెపి ప్రభుత్వం కుల జనగణనను వ్యతిరేకిస్తోందని దేశ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కులం ఆధారంగా జనగణన వల్ల సామాజిక, రాజకీయ భావోద్వేగాలు చెలరేగుతాయని, దాని వల్ల హిందూత్వ ఆధారిత జాతీయవాదాన్ని పెంచిపోషించాలనే బిజెపి ఎజెండా దెబ్బతింటుందని కొందరు సామాజిక శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. 1931లో జరిగిన కుల ఆధారిత జనగణనలో దేశంలో 52 శాతం ఓబీసీలు ఉన్నారని తేలింది. మండల్ కమిషన్ కూడా ఇదే శాతాన్ని నిర్ధారించింది. అప్పటి నుంచీ ఓబీసీలను లెక్కించే జనగణన దేశంలో జరగనే లేదు. దళితులు, ఆదివాసీల లెక్కతేలినా ఓబీసీలకు సంబంధించి జాతీయ స్థాయి డేటా ఎక్కడా లేదు. కుల జనగణన జరిగితే దేశంలో ముఖ్యంగా బిహార్, యూపీ వంటి రాష్ట్రాల్లో సామాజిక న్యాయ రాజకీయాలకు తావిచ్చినట్లవుతుంది. వారి ఆర్థిక, విద్యాపరమైన సామాజిక వెనుకబాటుతనం, వివిధ రాష్ట్రాల్లో వారి జనాభా, న్యాయ వ్యవస్థ, విద్యారంగం, వివిధ ప్రభుత్వ సంస్థల్లో వారి వాటా గురించి చర్చ జరుగుతుంది. బహుశా తమకు రాజకీయంగా ప్రయోజనం ఉంటుందని భావించడం వల్లనే కుల జనగణన జరగాలని ఇటీవల ఇండియా కూటమి డిమాండ్ చేసింది. ఇప్పటికే బిహార్‌లో జనతాదళ్ (యునైటెడ్), రాష్ట్రీయ జనతాదళ్ ప్రభుత్వం కుల ఆధారిత సర్వేను నిర్వహించింది. దీని వల్ల అణగారిన వర్గాలకు ప్రయోజనం జరుగుతుందని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అన్నారు. ఈ సర్వేను పాట్నా హైకోర్టు కూడా సమర్థించింది. మహిళా రిజర్వేషన్ తెర ముందుకు వచ్చిన ప్రతిసారీ ఓబీసీల రిజర్వేషన్‌పై చర్చ తీవ్రతరమవుతుందని తెలిసినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ చర్చను పెద్దగా పట్టించుకోవడం లేదని అర్థమవుతోంది. 1996లో దేవెగౌడ ప్రభుత్వ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అణగారిన మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కావాలని ఓబీసీ నేతలు డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మాదిరే వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు చట్టసభల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలని అప్పుడు బిజెపి నేత ఉమాభారతి డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల మహిళలే అత్యధికంగా కష్టాల పాలవుతున్నారని గుర్తు చేశారు. ఈ బిల్లుపై దేవెగౌడ ప్రభుత్వం శరద్ పవార్, మమతా బెనర్జీ ప్రభృతులతో ఏర్పాటు చేసిన సెలెక్ట్ కమిటీ కూడా ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. వాజపేయి హయాంలో కూడా ఓబీసీ నేతలు ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్‌లు మహిళా రిజర్వేషన్ బిల్లు వల్ల కేవలం అగ్రవర్ణాల మహిళలకే ప్రయోజనం జరుగుతుందని వాదించారు. మన్మోహన్ సింగ్ హయాంలో 2010లో ఈ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది కాని లోక్‌సభలో ఆమోదం పొందలేదు. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లును నాలుగేళ్ల వరకు యుపిఏ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టకపోవడానికి సంకీర్ణ ప్రభుత్వపు సమస్యలే కారణమని వేరే చెప్పనక్కర్లేదు. మోదీకి ఇప్పుడు మెజారిటీ సమస్య లేదు కనుక పార్లమెంట్‌లో ఆమోదానికి పెద్దగా కష్టపడనక్కర్లేదు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఓబీసీలకు సంబంధించి చర్చను మరోసారి రేకెత్తించే అవకాశాలున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష కూటమిలో చీలిక తేవాలన్నదీ కూడా మోదీ ప్రభుత్వ ఉద్దేశం కావచ్చు. మమతా బెనర్జీ వంటి నేతలు కుల జనగణనను అంగీకరించడం లేదు. కుల జనగణనను అడ్డుకోవడానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే రోహిణీ కమిషన్ నివేదికను ఒక అస్త్రంగా వాడుకోవాలని నిర్ణయించినట్లు కనపడుతోంది. ఓబీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గాలను బిజెపి తమ వైపునకు ఇప్పటికే తిప్పుకునేందుకు ఉత్తరాదిన చేసిన ప్రయత్నాలు విజయవంతం అయ్యాయి. ఓబీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగలేదని, రిజర్వేషన్లు కేవలం 10 ఓబీసీ వర్గాలకే ప్రయోజనం చేకూర్చాయని, 983 ఓబీసీ వర్గాలకు సున్నా నుంచి మూడు శాతం మేరకే ప్రయోజనం దక్కిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రోహిణీ కమిషన్ నివేదిక ప్రతిపాదన ప్రకారం ఓబీసీల ఉపవర్గీకరణ జరిగితే అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం ద్వారా వారిలో తమ బలం మరింత పెంచుకోవచ్చునని బిజెపి భావిస్తోంది. ఈ నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసే ముందు మోదీ ప్రభుత్వం జనగణన చేసినప్పటికీ కుల ఆధారిత జనగణన చేసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. దేశంలోని 95 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 46 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారని, పురుషుల కంటే ఎక్కువగా ఓటింగ్‌లో మహిళలే పాల్గొన్నారని గణాంక వివరాలు చెబుతున్నాయి. 2019 ఎన్నికలపై 'ఇండియా టుడే– ఆక్సిస్ మై ఇండియా' అధ్యయనం ప్రకారం, 46 శాతం మహిళా ఓటర్లు బిజెపి, మిత్రపక్షాలకు ఓటు వేయగా, యూపీఏకు 27 శాతం మహిళలు ఓట్లు వేశారని తేలింది. కనుక మహిళా రిజర్వేషన్ అమలులోకి రావడానికి మరి ఒకటి రెండేళ్లు పట్టినప్పటికీ దేశంలో మహిళల ఓట్లను తమ వైపునకు తిప్పుకునేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడం దోహదం చేస్తుందని భావించవచ్చు. దేశంలో ఎన్నికల వేడి తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో కొత్త పార్లమెంట్ ప్రారంభమైన రోజే బిజెపి, ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదాలు ప్రారంభమయ్యాయి. భవనంతో పాటు భావనలు కూడా మారాలని, పాత వ్యవహారాలకు స్వస్తి చెప్పాలని మోదీ తన ప్రసంగంలో చెప్పారు. ఈ విషయంలో ప్రతిపక్షాలకంటే అధికార పార్టీకే బాధ్యత ఎక్కువ ఉన్నదనడం అవాస్తవం కాదు. ప్రజాస్వామ్యానికి వేదిక అయిన పార్లమెంట్‌లో ప్రభుత్వం ఏ నిర్ణయాలు తీసుకోవాలనుకుంటున్నదో చెప్పకుండా రహస్యంగా ఉంచడం, రాత్రికి రాత్రి ఒక బిల్లును కేబినెట్‌లో ఆమోదించి తెల్లారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం, అన్ని నిర్ణయాలూ తానే ప్రకటించాలని ప్రధానమంత్రి ఆరాటపడడం ఆరోగ్యకరం కాదు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో గత ప్రభుత్వాలకు కూడా ఘనత ఇవ్వడంలో తప్పేముంది? పార్లమెంట్ ప్రమాణాలు మెరుగుపడాలంటే నిర్ణయాలు పారదర్శకంగా, నలుగురితో చర్చించి తీసుకోవాలి. ముఖ్యంగా ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. ప్రతిపక్షాలను వివిధ మార్గాల ద్వారా అణిచివేయాలనుకోవడం కూడా మానుకోవాలి. జర్మనీలో పార్లమెంట్ భవనం రీచ్ స్టాగ్ హిట్లర్ జాతీయవాద ప్రభుత్వ చర్యలకు రబ్బర్ స్టాంప్‌గా, హిట్లర్ ప్రసంగాలకు వేదికగా ఉపయోగపడింది. మన అందమైన నూతన పార్లమెంట్ భవనానికి ఆ స్థితి పట్టదనే ఆశిద్దాం.

# చంద్రబాబు 'విజన్'లో అవినీతికి చోటు లేదు !

నారా చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో ఎంతో ప్రత్యేకం. తెలుగుజాతి శక్తిని, ముఖ్యంగా యువత మేధాశక్తిని ప్రపంచవ్యాప్తంగా ప్రకాశింపచేయటంలో కీలకపాత్ర పోషించారు. అంతర్జాతీయంగా తెలుగువారి ఆర్థిక అభివృద్ధికి పునాదులు వేశారు. హైదరాబాద్ నగరాన్ని ఇంటర్నేషనల్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దటంలో ఘనమైన పాత్ర పోషించారు. సమాజ పురోగతికి వెన్నెముక వంటి యువత ఆలోచనలను ఉన్నత విద్యాభ్యాసం వైపు, లక్ష్యసాధన వైపు మళ్లించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఇప్పుడు అదే యువత భవితవ్యం కోసం తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ప్రోగ్రాంలో అవినీతి జరిగిందంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనను జైల్లో పెట్టడం ప్రపంచవ్యాప్తంగా యువతను కలవరపాటుకు గురిచేసింది. అందుకే ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతోపాటు అమెరికా, బ్రిటన్, కెనడా, జర్మనీ, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సైతం యువత ముఖ్యంగా ఐటీ నిపుణులు రోడ్లపైకి వచ్చి భారీ ప్రదర్శనలు, నిరసన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ప్రణాళికలను, పని విధానాన్ని నిశితంగా పరిశీలిస్తే మొత్తం అంతా పేదరికం నిర్మూలన, సంపద సృష్టి, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పన, సౌకర్యాల ఏర్పాటు చుట్టూనే తిరుగుతుంది. ఎంతో పురాతన నగరంగా ఘనమైన చరిత్ర ఉన్నప్పటికీ హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందటంలో చంద్రబాబు నాయుడు కృషి ఎనలేనిది. అంతెందుకు ఆయనతో, లేదా ఆయన హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ వ్యవస్థలతో కొద్దిపాటి పరిచయం ఉన్న అందరికీ తెలిసిన విషయం ఏమిటంటే– చంద్రబాబు నాయుడు తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకూ రాష్ట్ర అభివృద్ధి కోసమే ఏదో ఒక పని చేస్తూ ఉంటారని. అవినీతి సొమ్ము ఆర్జనే లక్ష్యం అయితే ఇదంతా ఆయనకు అవసరమా! మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే– ఇంతగా పాలనాంశాలపై దృష్టి సారించే చంద్రబాబు నాయుడు రాజకీయాల కూడికలు తీసివేతల లెక్కలు పట్టించుకోరంటే ఆశ్చర్యం కలుగుతుంది. 2004లో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసిన తర్వాత తన సీనియర్ సహచరునితో కలిసి కారులో ప్రయాణిస్తూ తాను కట్టిన నిర్మాణాలను చూస్తూ ఇంత అభివృద్ధి చేసిన తరువాత కూడా మనం ఎలా ఓడిపోయాం అని ఆశ్చర్యపోతూ అడిగారట. అప్పుడు ఆ సహచరుడు సమాధానమిస్తూ, 'సార్ మీ విజన్ ఎంతో ముందుకు ఉంటుంది. అది ప్రజలకు అర్థం కావాలంటే చాలా సమయం పడుతుంది' అని చెప్పారట. ఇది జరిగి సుమారుగా రెండు దశాబ్దాలైనా అభివృద్ధి విషయంలో ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చంద్రబాబు నాయుడు ఆలోచనల్లో ఏ విధమైన మార్పు లేదు. అందులో భాగంగానే చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సుమారుగా ఏడాది క్రితం ఎంపవర్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా యువతకు వివిధ కోర్సుల్లో నైపుణ్యం పెంచుకునేందుకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. చంద్రబాబు 'విజన్'లో అవినీతికి చోటు లేదు !



## మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజా ఆశీర్వాద యాత్ర



పెద్దపల్లి ఈరోజు ప్రతినిధి: పలు డివిజన్లోని ప్రతీ గడపకు తిరుగుతున్న ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేస్తూ,పిల్లల చదువులపై ఆరా తీస్తూ, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం నియోజకవర్గ ఇంచార్జి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ గారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు.

## మెటల్ రోడ్డును పరిశీలించిన వేమనపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోళి వేణుమాధవ్ రావు



వేమనపల్లి ఈరోజు ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గంవేమనపల్లి మండలం,వేమనపల్లి గ్రామ పంచాయతీ మంగేనపల్లి గ్రామంలో (10 లక్షల) మెటల్ రోడ్డును పరిశీలించిన లివేమనపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోళి వేణుమాధవ్ రావు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుబిడే మధుకర్ ,బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లింగా గౌడ్ ,మండల నాయకులు పురాణం లక్ష్మీ కాంత్ , తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టు సానుభూతిపరులు మిలిటెంట్లకి కౌన్సిలింగ్ నిర్వహించిన నీల్వాయి పోలీసులు



మంచిర్యాల జిల్లా ఈరోజు ప్రతినిధి: సెప్టెంబర్ 20మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల నీల్వాయి, కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు సానుభూతిపరులను, లొంగిపోయిన మావోయిస్టులను మరియు మిలిటంట్స్ గా గతం లో పనిచేసిన వారిని నీల్వాయి పోలీస్ స్టేషన్ కి పిలిపించి జైపూర్ ఏసీపీ మోహన్ గారు వారి యొక్క ప్రస్తుత పరిస్థితులను కుటుంబ వివరాలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపీ గారు మాట్లాడుతూ..... ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే సీఐ, స్థానిక ఎస్సై గార్ల కి తెలియజేయవచ్చని వాటిని చట్టపరిధిలో పరిష్కరించడానికి పోలీసు సహకరిస్తుందన్నారు. సంఘవిద్రోక శక్తులకు సహకరించ వద్దు అని మావోయిస్టులు గాని అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే, ఎలాంటి సమాచారం ఉన్న సంబందిత అధికారులకు చెప్పాలన్నారు. సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు అన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, మీ భద్రత మా బాద్యత అని వారికీ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, కోటపల్లి ఎస్ఐ సురేష్ కుమార్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్...





గొల్లపల్లి సెప్టెంబర్ 20, ఈరోజు ప్రతినిధి: గొల్లపల్లి మండల కేంద్రానికి ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా విచ్చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారికి ఘన స్వాగతం పలికిన గొల్లపల్లి పట్టణ ప్రజలు. మొదటగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కేంద్రంను ప్రారంభించారు. ఆరోగ్య మహిళా కేంద్రం ఆడబిడ్డలకు వరం లాంటిదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ఆడబిడ్డల సంక్షేమానికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మహిళల ఆరోగ్యం-ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్య మహిళ కేంద్రలను ఏర్పాటు చేస్తుంది. ఆరోగ్య మహిళ కేంద్రంలో మహిళలకు 8 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని, ప్రాథమిక దశలోనే పరీక్షలు చేయించుకుంటే ఏ వ్యాధినైనా నయం చేయవచ్చునని తెలిపారు. తర్వాత ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వాడ వాడ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ,50 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ఏనాడు కూడా పేద ప్రజల గురించి ఆలోచించలేదని, 200 రూపాయల పెన్షన్ ఇచ్చేదని, కానీ ఇప్పుడు అధికారంలోకి వస్తే 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని, రైతులకు 15 వేల రూపాయలు ఇస్తామని ప్రజలను మాభ్యపెడుతూ ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందని దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. మన ప్రభుత్వం రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు ,కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, బీసీ బంద్ లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. సంక్షేమంలో దేశంలోనే మన రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి అసత్యపు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన బిఆర్ఎస్ ను మరోసారి గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ప్యాక్స్ చైర్మన్ రాజ సుమన్ రావు, మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు పడాల జలంధర్, యూత్ కోఆర్డినేటర్ బోయ పోతూ గంగాధర్, యూత్ కన్వీనర్ రామ్ చంద్రారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రవీందర్, బిఆర్ఎస్వి అధ్యక్షులు చందు ,ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన వివేక్ వెంకటస్వామి....




గొల్లపల్లి సెప్టెంబర్ 20,ఈరోజు ప్రతినిధి: గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో బీజేపీ కార్యకర్త చింతపండు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి.అనంతరం మల్లన్న పేట, శంకర్రావుపేట, వెంగలపూర్, నందిపల్లె గ్రామాల్లో మేరీ ధేశ్ – మేరీ మాటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆరెస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు దాసరి మల్లేష్, గుండా లచ్చన్న, పొన్నం మల్లేష్, భీమ గంగన్న ఆధ్వర్యంలో 150 మంది కార్యకర్తలను వివేక్ గారు బీజేపీ లోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వివేక్ గారు మాట్లాడుతూ, ధర్మపురిలో ఎగిరేది కాషాయ జెండా అని, కార్యకర్తలు అందరూ బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, మండల అధ్యక్షుడు కట్ట మహేష్, జిల్లా ఉపధ్యక్షుడు గాజుల మల్లేశం, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఒరగంటి చెంద్రశేఖర్, అధికార ప్రతినిధి కాడే సూర్య నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాదం మహేష్ పటేల్, బిజెవైఎం మండల అధ్యక్షుడు లక్కాకుల వెంకటేష్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కోక్కు లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు కొంద్ర మల్లారెడ్డి,భీమా మహేష్, గోలి రమేష్, వనపర్తి రాజేందర్, మండల కార్యదర్శి అనసురచరణ్, గుర్రం రంజిత్ రెడ్డి, ఐటీ సెల్ కో కన్వనర్ గాజుల సిద్దు, స్థానిక నాయకులు మొరపల్లి బాలయ్య, బూత్ అధ్యక్షులు బండారి నరేష్, సిద్దేకి గంగన్న, ప్రేమ్ శివాజీ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లక్కాకుల రవి, బొనగాని దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## జియం గారు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 20: ఈరోజు ప్రతినిధి: మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ కార్మికులకు రెస్ట్ షెడ్లు, బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలని అలాగే నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... శ్రీరాంపూర్ డివిజన్లోని సిసిసి సెక్టర్ 1%ద%3,టౌన్ షిప్, కృష్ణాకాలని ఏరాయాలో గత 18సం"రాలుగా సివిక్ విభాగంలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం రెస్ట్ షెడ్లు కానీ, బాత్రూమ్స్ కానీ ఏర్పాటు చేయకపోవడం చాలా విచారకరం. సివిక్ లో ముఖ్యంగా మహిళా కార్మికులే ఎక్కువ మంది పని చేస్తుంటారు. మహిళలకు వ్యక్తిగత సమస్యలు ఉంటాయి. బాత్రూమ్స్ ఏర్పాటు చేయకపోతే వారు ఎక్కడకు పోవాలి. ఇప్పటి వరకు కనీస సౌకర్యాలు కూడా అధికారులు కల్పించలేదంటే కాంట్రాక్టు కార్మికుల పట్ల అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. మహిళల పట్ల కనీస కనికరమన్న అధికారులు చూపింకపోవడం దుర్మార్గం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సివిక్ సెక్టర్ ల్లో మహిళలకు రెస్ట్ రూంలు, బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలి. అలాగే నర్సరీలో పనిచేస్తున్న మహిళ నర్సరీ కార్మికులకు 2020 జూన్ నెల నుంచి కాంట్రాక్టర్ కు, కార్మికులకు మధ్య జరిగిన అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు ఇవ్వకుండా, ఇవ్వాల్సిన వేతనం కన్న తక్కువ వేతనాలు ఇవ్వడం జరిగింది. .1లక్ష 20వేల రూపాయలు వరకు కార్మికులకు రావాల్సిన డబ్బులను ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇట్టి విషయంపై అధికారులకు అనేకసార్లు మెమోరాండం రూపంలో అందజేసిన ఇప్పటివరకు కట్ చేసిన డబ్బులు అధికారులు ఇప్పించలేకపోయారు. ఫారెస్టు అధికారి చెక్కు ఉంది ఇస్తాను అని చెప్పి, సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన పాపాన పోలేదు. అలాగే 2022 సెప్టెంబర్లో సమ్మె సందర్భంగా యాజమాన్యం చేసిన అగ్రిమెంట్ లో భాగంగా నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలను అమలు చేయడం లేదు. దీనివలన కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వెంటనే జిఎం గారు సానుకూలంగా స్పందించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్, ఫిట్ అధ్యక్షకార్యదర్శులు సరోజన, కళా, స్వరూప, లక్ష్మి, అంకుస్, రంజిత్, నాగరాజు, అనిల్, దేవేందర్, ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల గౌడ సంఘం ఎన్నికలు



దస్తురాబాద్, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: దస్తురాబాద్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షునిగా మున్యల్ గ్రామం నుండి శ్రీ బుర్ర రాజు గౌడ్ ఉపాధ్యక్షులు గా బూత్కూర్ నుండి గంగాధర సత్యంగౌడ్ చెన్నూర్ నుండి హన్మగౌడ్ ప్రధాన కార్యదర్శిగా మున్యాల నుండి అల్లకొండ సాగర్ గౌడ్ దస్తురాబాద్ నుండి బుర్ర రామ్ గౌడ్ కార్యదర్శులుగా గొడిసిర్యల్ నుండి పోడేటి రాజు గౌడ్ భూత్పూర్ నుండి బొబ్బిలి నాగరాజు గౌడ్ పెరిక పల్లి నుండి పార్వతి గంగ గౌడ్ కోశాధికారులుగా బుర్ర సత్య గౌడ్ కాయల రాజా గౌడ్ ప్రచార కార్యదర్శులుగా గోరుక శంకర్ గౌడ్ శీలం ప్రభాకర్ గౌడ్ గౌరవ సలహాదారులుగా పోడేటి శంకర్ గౌడ్ బుర్ర ధర్మా గౌడ్ కార్యవర్గ సభ్యులుగా టేక్కొర్ల వెంకటేష్ గౌడ్ కోట ప్రభాకర్ శ్రీపతి గంగన్న గొల్లపల్లి నరేష్ గౌడ్ పి తిరుపతి గౌడ్ ను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల గౌడ కుల పెద్దలు గౌడ సంఘ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది

## మేడిపల్లి మండలంలో నూతన యాదవ కమిటీ ఎన్నిక



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి:, మేడిపల్లి మండల కేంద్రంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మేడిపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గౌరవ సలహాదారులుగా మీసాల భీమయ్య యాదవ్, అధ్యక్షులుగా అదే రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిలుగా మాదం వినోద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కొక్కెర రాజ్ కుమార్ యాదవ్, ఒడ్డవేని శేఖర్ యాదవ్, ఒలుపుల రాజేందర్ యాదవ్, కార్యదర్శులుగా అందుగుల ప్రశాంత్ యాదవ్, గుయ్యా అంజన్న యాదవ్, సిద్దుల మహేష్ యాదవ్, అధికార ప్రతినిధిగా కొక్కెర రాజేష్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా సంగ రత్నాకర్ యాదవ్, గార్లని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమాల్లో రాష్ట్రకౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్, వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ అదే లక్ష్మిరాజం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా బండ మల్లేష్ యాదవ్, ఎర్రవేణి లక్ష్మణ్ యాదవ్, భీమారం మండల అధ్యక్షులు రెబ్బస్ మల్లయ్య యాదవ్, కోరుట్ల మండలం రూరల్ అధ్యక్షులు కొండవేణి దేవయ్య యాదవ్, మరియు మండలంలోని అన్ని గ్రామాల యాదవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్లారికల్ నియామకములపై కార్మికుల నిరసన



మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కోల్ బెల్ట్ ప్రాంతంలోని క్లారికల్ నియామకములపై నిరసన వ్యక్తం చేసినటువంటి కార్మికులు హైదరాబాదులోని సింగరేణి భవన్ లో కాంట్రాక్టర్ ద్వారా క్లారికల్ నియామకలములపై కార్మికులు కన్నెర్ర చేశారు . యాజమాన్యం యొక్క నిర్ణయం పై శ్రీరాంపూర్ ఏరియా గనులపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తపరిచారు అనంతరం గని మేనేజర్ కు వినతి పత్రం అందజేసి ఎంతో అనుభవం ఉన్న క్లారికల్ ఉద్యోగులు గనుల డిపార్ట్మెంటల్ లో విధులు నిర్వహిస్తున్నారని కార్మికులు తెలియజేశారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముందు ఆందోళన




మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: మంచిర్యాల జిల్లాలోని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మరియు దుర్గం చిన్నయ్య వ్యవహరించిన తీరుకు వ్యతిరేకంగా బుధవారం మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే దుర్గం చిన్నయ్య క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అంగన్వాడి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు అంగన్వాడి ప్రభుత్వం ఉద్యోగుల గుర్తించాలని,వారి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం మధ్యాహ్నం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు అంగన్వాడీల నిరసన తెలిపారు వందలాది మంది అంగన్వాడీలు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి రాగా పోలీసు వారిని గేటు వద్దే అడ్డుకున్నారు, దీంతో అంగన్వాడిని పోలీసులు మధ్య తోపులాట జరిగింది,అయినా అంగన్వాడీలు పట్టు వదలకుండా నినాదాలు చేశారు

## మహిళా రిజర్వేషన్ పై బిజెపికి చిత్తశుద్ధి లేదు..

# మహిళా ఓటర్లను మభ్యపెట్టే డ్రామా నీలం పద్మ

యాదాద్రి భువనగిరి జిల్లా 20 సెప్టెంబర్ ఈరోజు ప్రతినిధి: మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో బిజెపి మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మహిళా ఓటర్లను మభ్య పెట్టే డ్రామా అని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ధ్వజమెత్తారు. ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవన్ లో మీడియా తో మాట్లాడుతూ ....రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో మహిళా ఓటర్లను మభ్య పెట్టేందుకు ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు తెరపైకి తెచ్చారని ఆరోపించారు. మహిళా జనాభా తెలియకుండా ఈ రిజర్వేషన్




ఎలా అమలు చేస్తారని పద్మ అన్నారు.లోకసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు 33% అమలు చేయకుండా ఆమోదించడం ఎందుకు? ఎప్పుడో అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. 2010 లో మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో ఆమోదం పొందింది. కానీ లోకసభలో ఆ రోజు కొన్ని పార్టీలు మద్దతు ఇవ్వలేదు కాబట్టి బిల్లు పాస్ కాలేదు. 2014 లో రెండు సభలలో మెజారిటీ ఉన్న ఎన్నికల ముందు మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో పెట్టడం అనేది ఎన్నికల స్టంట్. బిజెపికి మహిళా సాధికారత పైన ఈ బిల్లు ఆమోదం పొంది ఎప్పుడో చట్టం కూడా అయ్యేది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఈ డిలిమిటేషన్కు ఎందుకు ముడిపెట్టారని అన్నారు. లోకసభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి శ్రీమతి సోనియా గాంధీ గారు మద్దతు ఇచ్చారు రాజీవ్ గాంధీ గారు స్థానిక సంస్థలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారు . చట్టసభలలో కూడా మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని రాజీవ్ గాంధీ గారి కల. ప్రతి పురుషుడి విజయం వెనుక మహిళా ఉంటుంది కాంగ్రెస్ పార్టీ రాజ్యసభలో మొదటిసారి బిల్లు ప్రవేశపెట్టిందన్నారు .ఈ బిజెపి మోడీ ప్రభుత్వం మహిళాలోకాన్ని ఉద్ధరిస్తాడని అనుకోవడం మూర్ఖత్వం. మోడీకి చిత్తశుద్ధి ఉంటే బిల్లు అమలు చేయాలని మహిళలకు స్థానం కల్పించాలని పద్మ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పావని మంగమ్మ పద్మ స్వరూప రజిత దీప విశాలాక్ష్మి ఝాన్సీ చంద్రకళ శోభ లత వినోద సబిత సుగుణ సృజన జయశ్రీ అంజమ్మ ప్రసన్న పద్మ మొదలగువారు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లిలో బాలాజీకి అపూర్వ స్వాగతం..



వైరా, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: వైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు బాలాజీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ప్రజలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతి ఇంటింటికి వెళ్లి సోనియమ్మ సారే, చీరలను పంపిణీ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్ర నాయకులు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో గ్యారంటీ కార్డుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ సంక్షేమ పథకాలు ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిశీలించి స్పష్టమైన జాబితా రూపొందించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 20,ఈరోజు ప్రతినిధి: 2వ ఓటరు జాబితా సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం-2023లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయం, మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో ఫారం-6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2వ ఓటరు జాబితా సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ఈ నెల 19వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ఈనెల 28వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 4వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. స్పష్టమైన జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ఏజెంట్ల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మండల తహసిల్దార్ భోజన్న, రాజస్వ మండల అధికారి కార్యాలయం డి ఏ ఓ జోస్న సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గుర్రాల రామి రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు



ఎర్రుపాలెం సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: . ఎర్రుపాలెం మాజీ సర్పంచి గుర్రాల రామిరెడ్డి 14వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు ఎర్రుపాలెంగ్రామపంచాయతీలోని తెల్లపాడు గ్రామానికి చెందిన గుర్రాలు రామిరెడ్డి అనేక పదవులనుచేపట్టారు స్వర్గీయ మల్లెల జగన్నాథం 14 సంవత్సరాలు మండల అధ్యక్షులుగా సేవల చేయగా అనంతరం రామిరెడ్డి 12 సంవత్సరాల మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి అనతికాలములోని గ్రామ సర్పంచిగా ఎన్నిక కాబడ్డారు యువకుడు ఉత్సాహవంతుడైన రామిరెడ్డికాంగ్రెస్ పార్టీలో యువ ఉత్సాహాన్ని నింపిన యువ నాయకుడని ప్రజాపాలన కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంచి మనిషి అని అలనాటి జ్ఞాపకాలనుగుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తోలుత అభిమానులు అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటాన్ని ఉంచి పూలమాలవేసి నివాళులర్పించిన అభిమానులు ఆకుల నాగేశ్వరావు రంగారెడ్డి చిన్నం రాము రాజు ప్రభాకర్ బాబు అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లెల లక్ష్మణరావు ప్రతాపరెడ్డి కడియం శ్రీను ఆత్మ శ్రీనివాసరావు బొర్రా వెంకటనారాయణ గుడేటి బాబు దేవరకొండ శ్రీనివాసరావు దేవరకొండ అనిల్ కుమార్ స్వామి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి



శంకరపట్నం సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన కొడిమ్యాల కృష్ణమాచార్యులు ఆటో కిట్టన్న(52) అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వృత్తి రీత్యా కొద్దిరోజులుగా పౌరోహిత్యం చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా అకస్మాత్తుగా అస్వస్థత గురవడంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరగా, పరిస్థితి విషమించడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## శంకరపట్నంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన




శంకరపట్నం సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: మధ్యాహ్న భోజన కార్మికులు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు బుధవారం శంకరపట్నం మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆద్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తము చేసారు. జిల్లాలో ఉన్న బకాయి బిల్లులు వెంటనే మంజూరు చేయాలి పెంచిన వేతనాలు ఏప్రిల్ 2022 నుండి అమలు చేయాలి ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రబుత్వాన్ని కోరారు.

## జి. ఓ.59ను సద్వినియోగం చేసుకొని యాజమాన్య హక్కు పొందండి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 20,ఈరోజు ప్రతినిధి: ప్రభుత్వ భూములలో గత ఏండ్లుగా నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న వారికి ప్రభుత్వ ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అర్హత గల వారు సద్వినియోగం చేసుకొని యాజమాన్య హక్కు పొందాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న జి.ఓ. నం.59 క్రింద అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ విచారణ సర్వేను ప్రత్యేక అధికారి కె. చిన్నయ్యతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న వారికి అట్టి భూమిపై యాజమాన్య హక్కు కల్పిస్తూ ప్రభుత్వం అందించిన జి. ఓ. 59 సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దరఖాస్తు చేసుకొని నోటీసు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము చెల్లించి పట్టా పొందాలని తెలిపారు. సామాన్యులకు అందుబాటు ధరలో ప్రభుత్వ ఉత్తర్వులు 59 ప్రకారం రుసుము నిర్ణయించడం జరిగిందని, ఇది ప్రజలకు సువర్ణ అవకాశం అని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పూజ

**అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి**



మేడిపల్లి, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 సాయి మురళి అపార్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ రాగిడి లక్ష్మారెడ్డి విగ్నేశ్వర ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అధ్యక్షులు ఆకుల విజయ్ కుమార్, ఆకుల సుజాత, రాజు ఎమ్మెన్నార్ అపార్ట్ అసోసియేషన్ సభ్యులు సిహెచ్ వినోద యు సునీత జ్యోతిలు రాగిడి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఉప్పల్ బీరప్పగడ్డ మారుతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద ప్రత్యేక పూజ అన్నదాన కార్యక్రమం లో రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,సురేష్, సూర్యనారాయణ, జి రాజు, రాజేందర్, అజయ్, రంజిత్, సురేష్, శ్రీను, రోహన్, మహేష్ సభ్యులు రాగిడి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. అదంతా చూసి ఈఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి వంజరి సంతోష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, భాను గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయి బాబా, ఉప్పల అసెంబ్లీ ఎస్టి సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మల్లేష్ కురుమ, ఉప్పల్ మైనారిటీస్ చైర్మన్ జాంగిర్ బాబా, చందు యాదవ్ ఉప్పల్ డివిజన్ మైనార్టీ చైర్మన్ గజ్జల రాజు, శ్రీకాంత్ నాయక్, శ్రావణ్ కుమార్, కరిపే మల్లికార్జున్ నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండపాల్లో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: తల్లాడ విద్యుత్ శాఖ అధికారి రాజేష్




తల్లాడ, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్ల పట్ల భక్తులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ మండల విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండపాల్లో విద్యుత్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని చిన్నారులు, భక్తులు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి చిన్న పొరపాటు చేసిన ప్రమాదాలు పొంచి ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మండపాల్లో మంచిగా ఏర్పాటు చేసుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## గణనాథుని మహా పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కార్పొరేటర్



మేడిపల్లి, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: రామంతాపూర్ మెయిన్ రోడ్ డిమార్ట్ వద్ద శ్రీ లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన గణనాథుని మహా పూజా కార్యక్రమాల్లో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది 30 సంవత్సరాల గణేష్ ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, డివిజన్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కొత్తగట్టు గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



శంకరపట్నం సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో బుధవారం గణేష్ యూత్ ఆధ్వర్యంలో రొంటాల సురేందర్ రెడ్డి - మాధవి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అర్చన అభిషేకాలు జరిపి 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ యూత్ నిర్వాహకులు పూదరి తిరుపతి, పూదరి సాయి, పూదరి లడ్డు, తీగల రమేష్, తీగలవెంకటేష్, మాడ శ్రీనివాసరెడ్డి, తదితర భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సీఐటీయూ



మధిర రూరల్ సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో ఆశా వర్కర్లు సమస్యలపై వెంటనే పరిష్కరించాలి సిఐటియు వారి ఆధ్వర్యంలోమెడికల్ ఆఫీసర్ కి సమ్మె నోటీసు అందజేసిన ఆశ వర్కర్లుఆశా వర్కర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలోపీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్లకు ఈనెల 25 ఆశా కార్మికులు సమ్మె చేస్తున్నామని, సమ్మె నోటీసుని అందజేయటం జరిగిందిఈ సందర్భంగా ఆశ వర్కర్ల మాట్లాడుతూఆశా కార్మికులు గత 32 సంవత్సరాల నుండి గిరిజన ప్రాంతాలలో 18 సంవత్సరాల నుండి మైదాన ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, అంతేకాకుండా గ్రామాలలో అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే మందులను ప్రజలకు అందించడంలో ఆశా వర్కర్ల కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఆశా వర్కర్ల కీలకపాత్ర పోషించి డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అనే ఆశ వర్కర్లకు అవార్డు ప్రకటించింది అన్నారు. ఆశా వర్కర్లకు ఇంత పని చేస్తున్నా 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం లేదని అనేక ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఆశాలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలకు పెంచాలని ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పారి దాచుకొని లేని అదనపు పనులను చేయించి రాదని, టీవీ స్పీటం డబ్బాలను ఆశాలతో చేయించే పనులను రద్దు చేయాలని, బేబీ లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఆశాలకు పనిభారం తగ్గించి చాప్చార్జ్ విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న పి ఆర్ సి ని ఏరియాస్ ని వెంటనే విడుదల చేయాలని, కేంద్ర చెల్లించిన కరోనా రిస్క్ అలివేషన్స్ నెలకు 1000 చెప్పిన 16 నెలల బకాయి డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల సిస్టర్లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన యూనిఫామ్ను అందించాలని, కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అధికార వేదికలను అరికట్టాలని, ఆశాలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో సిజరన్స్ చేయాలని, నగర ప్రభుత్వ ఆసుపత్రికి గైకాల లిస్ట్ ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, లేని ఆడలా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి, ఆశా వర్కర్లు లక్ష్మి, నిర్మల, లీల, వసంత, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ శ్రీనివాసరావు



తల్లాడ, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా స్థానిక శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయం లో గణనాధున్ని ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు హాజరై గణేశునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణేశుని ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు పండి ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు కృష్ణయ్య, చెరుకూరి గోపాలరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి నూతనకల్ అధ్యక్షులు తమ్మినేని పాపారావు, కళ్యాణపు బాబు, శెట్టిపల్లి చంద్రయ్య, బలవంతపు లోకేశ్వరరావు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలో రూ.12.64కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శ్రీకారం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 20ఈరోజు ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంపెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో చెక్ పోస్ట్ నుండి సాగర్ రోడ్డు వెళ్లే దారిలో (చాకరి వాగు, చెన్న వాగు వద్ద) 5.45 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జ కు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కేంద్రం నుండి పసుమాముల వరకు 4.50 రూపాయల కోట్ల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తట్టిఅన్నారంలోని పలు కాలనీల్లో నిర్మించనున్న 1.38 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కుంట్లూర్ లో 1.31కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు %డ% వరద నీటి కాలువల పనులకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, కమిషనర్, వివిధ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద గోపవరం సొసైటీ నందు లబ్ధిదారులకు రుణమాఫీ మంజూరు



ఎర్రుపాలెంసెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: మండలంలోని పెద్ద గోపవరం సొసైటీ నందు కొత్త రుణాల రుణమాఫీ వచ్చిన సందర్భంగా ఎర్రుపాలెం డిసిసిబి బ్యాంకు నందు మంగళవారంసొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు నగదును అందజేశారు. 1205మంది లబ్దిదారులు గాను 440 మందికి రుణమాఫీ రాగా వారికి నేడు రుణమాఫీ నగదును అందించారు ఈ సందర్భంగా అక్కిరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ ఇంకా జరగాల్సి ఉందని చాలామందికి రావాల్సి ఉందని లిస్టులు పంపించామని ఎవరు అధైర్య పడద్దని అందరికీ రుణమాఫీ వచ్చే విధంగా లిస్టులు పంపించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మగినం వీరభద్రరావుఅసిస్టెంట్ మేనేజర్ సీఈఓ వీరారెడ్డి బ్యాంక్ సిబ్బంది రైతులుపాల్గొన్నారు.

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ మహిళా మణులు





ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: ఇటీవలే తుక్కుగూడ లోని రాజీవ్ గాంధీ ప్రాంగణం లో జరిగిన విజయభేరి సందర్భంగా తెలంగాణ ప్రధాత .. సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ కార్డులను స్వాగతిస్తూ.. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈరోజు ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లీ . సోనియా గాంధీ చిత్ర పటానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు,అధిబట్ల మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ గార్లతో కలిసి పాలాభిషేకం చేసిన జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి..కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ . సోనియా గాంధీ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ కార్డులను స్వాగతిస్తూ నేడు ఈ యొక్క ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే 6గ్యారంటీ కార్డులను ప్రవేశపెట్టిన సోనియా గాంధీ గారికి మహిళా కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిందని అలాగే పక్క రాష్ట్రంలోని కర్ణాటక లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నెరవేర్చిన సంగతి ఆమె గుర్తుచేశారు అటు కేంద్రం లో ఇటు రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆమె ధీమా వ్యక్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ..గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఏ బ్లాక్ అధ్యక్షురాలు సుబ్బురు మల్లిక పాండు స్థానిక కౌన్సిలర్స్ . సుజాత నందు,రేవల్లి హరిత యాదగిరి మాజీ మహిళా సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్స్,వివిధ మున్సిపాలిటీల అధ్యక్షులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించాలి ఏనూక మాదిగ



మధిర సెప్టెంబర్ 20 మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ కార్యాలయం ముందు 12వ రోజు ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన ఎం ఇ ఎఫ్ నాయకులు పార్శపు ఏనుక మాదిగ సందర్భంగా వారు మాట్లాడుతూపార్లమెంట్ సమావేశంలోని ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉద్యమం ప్రారంభించిన సంపూర్ణమతించి కూడా ఎందుకు వర్గీకరణ పై నిర్లక్ష్యం పార్టీలు వహిస్తున్నాయో చెప్పాలని రాజకీయ పార్టీలు మౌనం వీడాలని చిత్తశుద్ధి ఉంటే చిట్ట చివర పార్లమెంట్ సమాజంలో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజవర్గ ఇన్చార్జ్ కోట హనుమంతరావు మాదిగ మండల కోఆర్డినేటర్ రాయవరపు దేవదాసు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ ఎంఎస్ఎఫ్ మధిర మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎమ్మెస్పీ నాయకులు తడకమల్ల పుల్లయ్య మాదిగ, రాజరత్నం మాదిగ, ఏనుక మాదిగ ప్రసాద్ పల్లె పోగు స్వామి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు వెండి శంఖం వితరణ



మధిర సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లో గల శ్రీ సిద్ధి వినాయక దేవాలయ స్వామి వారికి వెండి శంఖం శ్రీ రాళ్ల బండి వెంకటసుబ్బయ్య సిద్ధాంతి భారద్వాజస గోత్రం జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీమతి రాళ్ల బండి నిర్మల చే ఈ రోజున వినాయకుడి గుడి నందు చైర్మన్ బాణాల శంకరాచారి ఆధ్వర్యంలో పూజారి రవి శాస్త్రి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీమతి రాళ్ల బండి నిర్మల వారి కుమారులు శ్రీ రాళ్ల బండి రామకృష్ణశాస్త్రి ధర్మపత్ని బాలత్రిపుర సుందరి, రాళ్ల బండి చంద్రశేఖర్ శర్మ ధర్మపత్ని రమా కల్యాణి, రాళ్ల బండి దేవి ప్రసాద్ ధర్మపత్ని సాయి లక్ష్మి, వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి, పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు తదితర భక్తులు పాల్గొన్నారు

## వెల్స్పన్ ఫౌండేషన్ అధ్వర్యంలో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ సహకారం తో ఉచిత వైద్య శిబిరం




చేవెళ్ల సెప్టెంబర్ 20ఈరోజు ప్రతినిధి: వెల్స్పన్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జ్ అధ్వర్యంలో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ వారి సహకారం తో చేవెళ్ల మండలంలోని మల్లా రెడ్డి గూడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు. చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్లా రెడ్డి గూడ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ వైద్య శిబిరాన్నికి దాదాపు 192 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు ..20 మంది ఆపరేషన్ కొరకు తేల్చారు. అందులో ఎక్కువ శాతం 50 సంవత్సరాల పైబడిన వ్యక్తులు ఉన్నట్టు వైద్య బృందం తెలిపింది ఎక్కువ సమస్యలు మోకాళ్ల నొప్పులు కంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు ఈ మోకాల సమస్యలు ఉన్న వ్యక్తులకు పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్ చేయిస్తామని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. ఈ యొక్క కార్యక్రమాలలో వెల్స్పన్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జి జిఎం సురేఖ మరియు ప్రాజెక్టు మేనేజర్ బి భద్రయ్య మరియు పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ డీజీఎం డాక్టర్ సుమన్ కుమార్, నీరజ ఇతర వైద్య బృందం పాల్గొన్నారు..

## వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన వెదురు కృష్ణారెడ్డి దంపతులు..




తల్లాడ, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో హెచ్ పీ బంక్ ఎదురుగా ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో వినాయక ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 3వ రోజు వెదురు కృష్ణారెడ్డి, సరస్వతి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండి అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ దేవాలయం వద్ద భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంగాపురంలో పోషకాహార మాసోత్సవాలు..



తల్లాడ, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలం అన్నారుగూడెం సెక్టార్ మంగాపురం అంగన్వాడీ సెంటర్ లో పోషకాహార మాసోత్సవాల్లో ఎక్సిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్ వై జర్ హాబీమ్యూనిసా బేగం మాట్లాడుతూ తల్లులకు సమతుల్యత ఆహారం, చిరుధాన్యలు, విటమిన్స్, ప్రోటీన్లు, ఆకుకూరలు ప్రాముఖ్యత, గురించి వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ ఉదయ్, ఉపసర్పంచ్ నాగ నరసింహారావు, సెక్రటరీ రాజు, ఆశా జయమ్మ, గర్భిణీలు,బాలింతలు, గ్రామ పెద్దలు, పిల్లల తల్లులు, అంగన్వాడీ టీచర్ వసంత, ఆయా అనూష పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 20 ఈరోజు ప్రతినిధి: ఉప్పల్ నల్ల చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లను అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్,బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతి రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి , స్వీట్ హౌస్ రాజు, వంశీ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ శంకర్ సాలిడ్ రిప్లై వైరల్.!



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి పలువురు టాలెంటెడ్ అండ్ స్టార్ దర్శకుల్లో హరీష్ శంకర్ కూడా ఒకరు. మరి హరీష్ శంకర్ అయితే ఇప్పుడు తన కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ సినిమా ఇచ్చిన హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో రెండో సినిమా "ఉస్తాద్ భగత్ సింగ్" అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే వచ్చిన అప్డేట్ లు కానీ పోస్టర్ లు కానీ ఫ్యాన్స్ లో మరింత ఆసక్తిని పెంచాయి.అయితే ఈ సినిమా షూట్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఎప్పటి నుంచో అయితే కొందరి ఫ్యాన్స్ లో ఎక్కడో డౌట్ అసంతృప్తి అలా మిగిలిపోయింది. దీనితో హరీష్ సినిమాని తన మార్క్ స్పీడ్ లో కంప్లీట్ చేయడం కూడా వారికి తప్పులా కనిపిస్తుంది కాబోలు. దీనితో క్వాలిటీ లేకుండా సినిమా చేస్తున్నారు దేవునిపైనే భారం వేస్తున్నామని రిప్లై ఇచ్చిన ఓ ఫాలోవర్ కి అయితే హరీష్ ఇచ్చిన సాలిడ్ రిప్లై ఇప్పుడు వైరల్ గా మారింది."అంతే కదా తమ్ముడు అంతకు మించి ఏం చేయగలవ్ చెప్పు? ఈలోగా కాస్త కెరీర్, ఉద్యోగం, చదువుపై దృష్టి పెట్టు వాటిని మాత్రం దేవుడికి వదిలేయకు" అంటూ తన మార్క్ రిప్లై ఇచ్చారు. దీనితో ఈ సావేజ్ రిప్లై ఇప్పుడు సోషల్ మీడియాలో ఇతర ఫ్యాన్స్ లో అయితే వైరల్ గా మారింది.

## "స్కంద" డోస్ పెంచాల్సిందేనా?




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ మాస్ చిత్రమే "స్కంద". మరి బోయపాటి నుంచి సెన్సేషనల్ హిట్ ''అఖండ'' అనంతరం వస్తున్నా సినిమా ఇది అంచనాలు అయితే దీనిపై ఉన్నాయి. ఇక ఇదిలా ఉండగా మేకర్స్ ఈ చిత్రాన్ని స్టార్టింగ్ నుంచే పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా అయితే అనౌన్స్ చేశారు. మరి సినిమా రిలీజ్ దగ్గరకి కూడా వచ్చేస్తుంది. అయినా కూడా ఇంకా ఎక్కడా కూడా అగ్రెసివ్ ప్రమోషన్స్ అయితే కనిపించడం లేదు. తెలుగులోనే అంతంత మాత్రం ప్రమోషన్స్ కనిపిస్తుండగా ఇంకా మిగతా భాషల్లో అసలు ప్రమోషన్స్ కనిపించడం లేదు. దీనితో సినిమా విడుదలకి కేవలం కొన్ని రోజుల సమయమే మిగిలి ఉండడంతో ఈ డోస్ అయితే సరిపోదు అని రామ్ ఫ్యాన్స్ అనుకుంటున్నారు. మరి ఈ చిత్రం పాన్ ఇండియా రిలీజ్ ఉంటుందా లేక చాలా సినిమాల్లానే లాస్ట్ మినిట్ లో లిమిటెడ్ రిలీజ్ అవుతుందా అనేది చూడాలి మరి.

## వేణు తొట్టేంపుడికి ఆ బిజినెస్ లు ఉన్నాయా..?



స్వయంవరం, చిరునవ్వుతో, హనుమాన్ జంక్షన్ ఈ సినిమాలు అప్పుడు ఇప్పుడు కాదు ఎప్పుడు చూసినా సరే అందులో నటించిన వేణు చేసిన కామెడీ ఆయన డైలాగ్ డెలివరీ అన్నీ అలరిస్తాయి. హీరోగా చేసిన తక్కువ సినిమాలే అయినా ఆడియన్స్ ను మెప్పించే సినిమాలు చేసిన వేణు ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ మళ్లీ ముఖానికి రంగేసుకున్నారు. ఈమధ్యనే రవితేజతో కలిసి రామారావు ఆన్ డ్యూటీ సినిమాలో నటించాడు. ఆ సినిమా అంతగా కమర్షియల్ హిట్ అవలేదు కానీ వేణుని మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకొచ్చారు. ఇక లేటెస్ట్ గా అతిథి అంటూ ఒక హారర్ వెబ్ సీరీస్ తో కూడా వేణు ఎంటర్టైన్ చేశారు. అతిథి వెబ్ సీరీస్ లో వేణు వరకు తన నటనతో ఆకట్టుకున్నారు. ఈ వెబ్ సీరీస్ కూడా ఆయన కెరీర్ కు మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. అయితే హీరోగా సినిమాలు మానేసిన వేణు 10, 15 ఏళ్ల దాకా ఏం చేశాడు అంటే రీసెంట్ ఇంటర్వ్యూలో వీటికి క్లారిటీ ఇచ్చాడు. తనకు చాలా బిజినెస్ లు ఉన్నాయని వాటిని చూసుకుంటూ ఉన్నానని అన్నారు. హీరో వేణు ముఖ్యంగా రోడ్ కాంట్రాక్టులు, డ్యాం లు నిర్మిస్తారని తెలుస్తుంది. మన దగ్గర కన్నా ఉత్తరాఖండ్, అరుణాచల ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ ఇలా దేశం మొత్తం లో తను చాలా రోడ్ వర్క్ చేస్తుంటానని. మళ్లీ ఇన్నాళ్లకు వరుస అవకాశాలు వస్తున్నాయి ఇప్పుడు నెలలో కొన్ని రోజులు సినిమాలకు కొన్ని రోజులు బిజినెస్ కోసం టైం కేటాయించాలని అనుకుంటున్నానని అన్నారు వేణు. అప్పుడప్పుడు పొలిటికల్ క్యాంపెయిన్ లో కనిపించడం గురించి ప్రస్తావిస్తూ తన బావ ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర రావు కోసం ప్రచారం లో పాల్గొంటానని అంతే తప్ప తనకు పాలిటిక్స్ లో వచ్చే ఉద్దేశం ఏమాత్రం లేదని అన్నారు వేణు. ఉస్తాద్ కౌంటర్ ఒకప్పుడు హీరోగా చేసి ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసిన వేణు మళ్లీ ఇన్నాళ్లకు ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అయితే ఈసారి తనకు ఎలాంటి పాత్ర వచ్చినా చేస్తానని ఇక మీదట ప్రయోగాలు చేసేందుకు కూడా రెడీ అని అంటున్నారు వేణు. ఆ క్రమంలోనే అతిథి చేశానని తను ఇదివరకు ఎప్పుడు ఇలాంటి జోనర్ చేయలేదని అతిథి అందుకే చాలా కొత్తగా అనిపించిందని అన్నారు వేణు. అవకాశం వస్తే విలన్ గా కూడా చేసేందుకు రెడీ అంటున్నారు వేణు. రాబోయే సినిమాల్లో తనని చాలా కొత్త పాత్రల్లో చూస్తారని అంటున్నారు.

## అంతకు మించి నువ్వేమి చేయగలవు..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రీసెంట్ గా బ్రో మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ మూవీ పవన్ ఫ్యాన్స్ ని ఫుల్ ఖుషీ చేసింది. దీంతో, ఆయన తదుపరి మూవీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఉస్తాద్ భగత్ సింగ్ ఎప్పుడెప్పుడు విడుదలౌతుందా అని వెయిట్ చేస్తున్నారు. అయితే, పవన్ వేరే విషయాల్లో బిజీగా ఉండటం వల్ల, ఆ మూవీ వాయిదా పడుతూ వస్తోంది. ఈ క్రమంలో తాజాగా, ఈ మూవీ నుంచి ఓ అప్ డేట్ వచ్చింది. దాని ప్రకారం, ఈ మూవీ షూటింగ్ 50శాతం పూర్తయ్యిందట. ఇదే విషయంపై ఓ అభిమాని డైరెక్టర్ హరీష్ శంకర్ కి ఓ ట్వీట్ చేశాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' 50శాతం పూర్తయ్యిందంట కదా సర్, ఇక క్వాలిటీ ఆ దేవుడి మీదే భారం వేశాం' అంటూ ట్వీట్ చేశాడు. దానికి డైరెక్టర్ హరీష్ శంకర్ చాలా సరదాగా కౌంటర్ ఇవ్వడం విశేషం. 'అంతే కదా తమ్ముడు అంతకు మించి నువ్వేమి చేయగలవు చెప్పు..? ఈ లోగా కాస్త కెరీర్, జాబ్, స్టడీస్ మీద ఫోకస్ పెట్టు, వాటిని మాత్రం దేవుడికి వదిలేయకు, ఆల్ ది బెస్ట్' అంటూ స్వీట్ గా కౌంటర్ వేస్తూ రిప్లై ఇచ్చాడు. ఈ ట్వీట్ ప్రస్తుతం వైరల్ గా మారింది. ఇంకేముంది ఇతర ఫ్యాన్స్ కూడా ఆ ట్వీట్ కి రిప్లై ఇస్తుండటం విశేషం. కెరీర్ పోయినా పర్వాలేదు కానీ, మళ్లీ గబ్బర్ సింగ్ లాంటి ఓ హిట్ ఇవ్వండి చాలు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ మూవీలో పవన్ సరసన శ్రీలీల నటిస్తోంది. మరో హీరోయిన్ కూడా నటించే అవకాశం ఉందట.ఇటీవల హైదరాబాద్ లో ఈ మూవీకి సంబంధించిన ఓ షెడ్యూల్ కూడా పూర్తి చేశారు. అంతకంటే ముందు లాంఛనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎడిటింగ్ కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. భారీ బడ్జెట్లో రూపొందుతున్న ఈ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల సినిమా మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకోగా, దాని ఎడిటింగ్ పనులు కూడా ప్రారంభించారు. ఇప్పుడు రెండో షెడ్యూల్ జరుగుతోంది. మరి ఈ సినిమాతో హరీష్ పవన్ ఫ్యాన్స్ ని ఏమాత్రం మెప్పిస్తాడో చూడాలి.

## మహేష్ జంటతో చరణ్

## చిరునవ్వు అయితే వీరందిరలో మహేశ్



టాలీవుడ్ లో సూపర్ స్టార్-మెగాస్టార్ ఫ్యామిలీ మధ్య ఉన్న అనుబంధం గురించి తెలిసిందే. అయితే తాజాగా ఈ రెండు కుటుంబాలకు చెందిన వారసులు రామ్‌చరణ్-మహేశ్ బాబు ఒకే చోట కలిసి సందడి చేశారు. ఇద్దరు సరదాగా ముచ్చటించుకుంటూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ప్రస్తుతం ఆ పిక్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. అన్నపూర్ణ స్టూడియోలో అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాలు గ్రాండ్‌గా జరుగుతున్నాయి. ఏఎన్ఆర్ విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అక్కినేని కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు. అలాగే ఈ శతజయంతి ఉత్సవాలకు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. వీరిలో ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, దర్శకుడు రాజమౌళి, కీరవాణి, హాస్య నటుడు బ్రహ్మానందం, మురళీమోహన్, శ్రీకాంత్, జగపతిబాబు, మోహన్‌బాబు, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, రానా, నాని, విష్ణు, సుబ్బిరామిరెడ్డి, రామోజీ ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి, డీజీపీ అంజనీకుమార్, పాల్గొన్నారు. అయితే వీరందిరలో మహేశ్ బాబు-రామ్ చరణ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఇద్దరు కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారితో పాటు మహేశ్ భర్య నమ్రత కూడా ఉన్నారు. మధ్యలో నమ్రత కూర్చోగా.. అటు ఇటు మహేశ్-చరణ్ కూర్చొని.. నవ్వులు చిందిస్తూ సరదాగా మాట్లాడుకోవడం ఎంతో చూడముచ్చటగా కనిపించింది. రామ్‌చరణ్ బ్లాక్ కలర్ డ్రెస్‌లో కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని ఉండగా.. నమ్రత గ్రీన్ కలర్ ట్రెడిషనల్ లుక్‌లో... మహేశ్ ఎప్పటిలాగే ప్లెయిన్ మెరూన్ టైప్ కలర్ షర్ట్‌తో అందంగా కనిపించారు. ప్రస్తుతం వీటికి సంబంధించిన బ్యూటిఫుల్ పిక్స్ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతున్నాయి.

## అప్పుడే బుల్లితెరపై "భగవంత్ కేసరి" ప్రమోషన్స్ స్టార్ట్.!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన లేటెస్ట్ మాస్ యాక్షన్ డ్రామానే "భగవంత్ కేసరి". మరి వరుస హిట్స్ అనంతం బాలయ్య నుంచి వస్తున్నా సినిమా ఇది కావడంతో గట్టి అంచనాలు దీనిపై నెలకొనగా ఈ సినిమా కోసం అయితే అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రం విషయంలో అయితే మేకర్స్ అప్పుడే ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసేసారు. మొట్ట మొదటిగా బుల్లితెర ఆడియెన్స్ ని టార్గెట్ చేసి భగవంత్ కేసరి యూనిట్ జీ తెలుగు ఛానెల్లో ఓ ప్రోగ్రాం కి కూడా హాజరు అయ్యారు. దీనితో సినిమా రిలీజ్ కి ఇంకా నెల సమయం ఉన్న లోపలే ఇలా స్టార్ట్ చేయడం సినిమాకి బూస్టప్ అని చెప్పాలి. దర్శకుడు అనీల్ రావిపూడికి ఆల్రెడీ స్మాల్ స్క్రీన్ పై మంచి క్రేజ్ ఉంది. దీనితో మంచి ప్లానింగ్ ప్రకారమే ఇపుడు మూవ్ అవుతున్నారు అని చెప్పాలి. మరి ఈ ప్రోగ్రాంకి అయితే తనతో పాటుగా సంగీత దర్శకుడు థమన్ కూడా హాజరయ్యాడు.



Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.